
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 25, అక్టోబర్ 2024 16 పేజీలు





## ధాన్యం కొనుగోళ్లకు 20 వేల కోట్ల నిధులు

- వానాకాలం సీజన్లో రికార్డు స్థాయి ధాన్యం దిగుబడి
- 150 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- సన్నాలకు ప్రోత్సాహకంగా 500 బోనస్
- సాగునీటి రంగానికి 28,000 వేల కోట్లు
- జనవరి నుండి తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం
- మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి

2వ పేజీలో...





# అభివృద్ధి ఫలాలు.. అందరికీ అందాలి

- సంక్షేమ కార్యక్రమాల అమలు భేష్
- 21 శాతానికి తగ్గిన రక్తహీనత
- స్వచ్ఛ భారత్‌లో అందరినీ భాగస్వామ్యం చేయాలి
- మెరుగైన స్థానంలో నిలిచిన విద్య, వైద్య రంగాలు
- స్టాల్స్‌ను సందర్శించిన గవర్నర్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- వికసిత భారత్ కావాలని ఆకాంక్ష
- అధికారులు, కళాకారులు, ప్రముఖుల ముఖాముఖిలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

## అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**ప్రభాతవార్త , సూర్యాపేట :**
అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందందుకు తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం ఆయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు,


2 లో..

# భరోసా నిధుల పంపిణీపై.. చేతులెత్తేసిన సర్కార్

- -చేజారిన వానాకాలం పంట నిధులు
- -గందరగోళంలో అన్నదాతలు

**గుండాల ప్రభాతవార్త:**
ఊరిస్తూ వస్తున్న రైతు భరోసా నిధులు పంపిణీపై ప్రభుత్వం చేతులెత్తయడంతో అన్నదాతల ఆశలు ఆడియాశలు అయ్యాయి. గత 25 రోజుల క్రితం వానాకాలం సీజన్ ముగిసినప్పటికీ ప్రభుత్వం ఇస్తామన్న రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా చల్లగా చావు కబరు చెప్పినట్లు ప్రస్తుతం గడిచిపోయిన వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను చెల్లించడం లేదంటూ సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి స్పష్టమైన ప్రకటన చేయడంతో అన్నదాతల ఆశలు అడియాశలుగానే మిగిలాయి. కొండంత ఆశయముతో రైతుబంధు స్థానంలో రైతు భరోసాను తీసుకురావడంతో పాటు సేద్యం చేసిన

2 లో..





2లో...

## రక్షితనీటి సరఫరాలో తాగునీటి సహాయకుల పాత్రకీలకం: కలెక్టర్

**ఆలేరు ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రజలకు తాగునీటి సరఫరాలో తాగునీటి సహాయకుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే అన్నారు. ఆలేరు మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ

16లో...

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో మెగా రక్తదాన కార్యక్రమాలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



# అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారులకార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021 లో 73శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయితీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారతపై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతి 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతి వృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవధిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని, ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా, సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని 28వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి అన్ని విషయాలలో చురుకైన సహకారం అందిస్తున్నదని, ఆహార భద్రతలో భాగంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోలల బియ్యాన్ని అందజేస్తున్నామని, వారు మెరుగైన ఆహారాన్ని భుజించాలన్న ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి సన్న బియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్‌ను సన్న ధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరిధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా చేయాలని తమ లక్ష్యమని, రైతులు పండించిన ధాన్యం సేకరించేందుకు 20 వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్ గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటి ఎపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్రపరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతో పాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం, నీటిపారుదల విద్యుత్, పౌర సరఫరాలు, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్‌తో పంచుకున్నారు. పేరిణి రాజ్ కుమార్, వాలీబాల్ ప్లేయర్ సుశాకర్ రెడ్డి నేషనరల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్‌రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు, కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి, కొత్త భద్రయ్యచారి, షేక్ ముస్తఫా, డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం గోపయ్య, కవి పెద్దిరెడ్డి గణేష్, ధియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివి ఎస్సార్ రాఘవరావు, వేముల నారాజు కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవానీ శంకర్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చన, సూర్యాపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నపూర్ణ, తిరుమలగిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరుపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శాలువా జ్ఞాపికతో సన్మానించారు.

# ధాన్యం కొనుగోళ్లకు 20 వేల కోట్ల నిధులు

ప్రభాతవార్త , సూర్యాపేట :

ధాన్యం కొనుగోళ్లకై 20 వేల కోట్లు నిధులు కేటాయించినట్లు ఈ వానా కాలం సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వస్తుందని 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేసినట్లు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనసిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధికారులు, కళాకారులు తదితరులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణం, ఆనకట్టలు ఆధునీకీకరణ పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం సాగులోకి కొత్త ఆయకట్టు వస్తుందన్నారు. ఐదేళ్లలో సాగులోకి 30 లక్షల ఎకరాల ఆయకట్టు రానున్నట్లు తెలిపారు. జనవరి నుండి తెల్లరేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వనున్నట్లు ఆహార భద్రత కింద ఆరు కిలోల బియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. సిమెంటు పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులతో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. చారిత్రాత్మక నేపధ్యానికి సూర్యాపేట పునాది అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలకు సూర్యాపేట అడ్డా అన్నారు. జమీందారులు జాకీర్దారులకు వ్యతి రేకంగా ఉద్యమించిన గడ్డ సూర్యాపేట అన్నారు. కొత్త రాష్ట్రంలో సంచలన అభివృద్ధి జరుగుతుందన్నారు. చిన్న రాష్ట్రం అయినప్పటికి సుసంపన్నంగా తయారయ్యిందన్నారు. ఐటీ, ఫార్మా రంగాలలో ప్రపంచం నలుమూలల నుండి రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో సన్నధాన్యానికి 500 రూపాయాలు బోనస్ ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దుకుతుందన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు నీటిపారుదల రంగం కి 28000 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆనకట్టల ఆధునీకీకరణ చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్ల కాలంలో 30 లక్షల కొత్త ఆయకట్టును సాగులోకి తెచ్చేందుకు నిర్ణయించామన్నారు. సూర్యాపేట జిల్లాను సస్యశ్యా మలంగా చేస్తామని ఇప్పటికే వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధిస్తుం దన్నారు. చిన్న రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

# రక్షితనీటి సరఫరాలో తాగునీటి సహాయకుల పాత్రకీలకం: కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

మంచినీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజులపాటు జరిగిన అవగాహన, శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా గురువారం ఆలేరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మంచినీటి సహాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, నీటి సరఫరాలో తలెత్తే ప్రాథమిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. జిల్లాలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయన్నారు. శిక్షణ పొందిన వారికి కలెక్టర్ ధ్రువపత్రాలు అందజేశార్, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈ కృష్ణయ్య, ఈఈ కరుణాకరన్, జెడ్పీ సీఈఓ శోభారాణి, డీపీవో గోపాల్, ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్, ఏఈలు మహేష్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా నిధుల పంపిణీపై చేతులెత్తేసిన సర్కార్

**(మొదటి పేజీ తరువాయి..)**

భూములకు ఎకరాకు 5 వేల నుంచి రూ.7,500 వరకు పెంచి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరకపోవడమే కాకుండా ఇప్పటివరకు ఊరించిన భరోసా నిధుల పంపిణీ ప్రక్రియ లేదని ప్రకటన రావడంతో వ్యవసాయ రైతాంగం ఉసురుమంటుంది. గత ఆరేళ్లుగా 11 విడుదలగా వస్తున్న రైతుబంధు నిధులు ప్రస్తుతం వానకాలం పంటకు సంబంధించిన రైతుబంధు నిధులు నిలిచిపోవడంతో రైతు కుటుంబాల నుండి తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వాస్తవంగా గత ప్రభుత్వం సేద్యానికి ముందే ఎకరాకు రూ.5 వేలు చొప్పున రైతుల పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎంత భూమి అయితే ఉంటుందో అంతే మొత్తంలో రైతుల ఖాతాల్లో నిధులను జమ చేస్తూ వస్తుంది. గత 11 విడతలగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11 లక్షల మంది రైతులకు సుమారు రూ.1300 కోట్లను ౦తుబంధు నిధుల కింద రైతుల ఖాతాలో జమ చేసింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రైతుబంధు స్థానంలో రైతు భరోసా స్కీం కింద ఎకరాకు రూ.5వేల నుంచి రూ.7500 పెంచడంతోపాటు సేద్యానికి కావలసిన పెట్టుబడులకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తామన్న ఇచ్చినా హామీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోతున్న రైతు భరోసాపై పథకం అమలుపై స్పష్టతనివ్వకపోవడంతో రైతుల నుంచి తీవ్ర అసంతృప్తులు వ్యక్తం అవుతున్నాయి. కాగా గత 25 రోజుల కింద వానకాలం సీజన్ ముగిసి పంటలు ఇప్పుడిప్పుడే చేతికి వస్తున్న రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన రైతు భరోసా నిధుల విడుదల చేయడం లేదంటూ ప్రభుత్వం నుండి ప్రకటన రావడంతో అన్నదాతలు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన 2018 వానకాలం నుంచి ప్రారంభమైన రైతుబంధు నిధుల పంపిణీ కార్యక్రమం ఇప్పటివరకు జిల్లాలో 12 విడతలుగా రైతుల ఖాతాలో జమ అయ్యాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 వాన కాలం నుంచి 2023 యాసంగి వంటకాలం వరకు సుమారుగా 24,63, 231 మంది రైతులకు గాను సుమారుగా రూ.3097కోట్ల రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ అయినట్టు సమాచారం. 2018 వానా కాలంలో 17,08,090 మంది రైతులకుగాను రూ.204.83 కోట్లు, 2018 యాంసగి పంట కాలంలో 16,03,289 మంది రైతులకు గాను రూ.198. 87కోట్లు, 2019 వానకాలం పంటకాలంలో 17,02,242 మంది రైతులకు గాను రూ.216.93కోట్లు, 2019 యాసంగి పంట కాలంలో 13,09,191 మంది రైతులకుగాను రూ.153.85 కోట్లు, 2020 వానాకాలం పంట కాలంలో 20,03,516 మంది రైతులకు గాను రూ.285.45కోట్లు, 2020 యాసంగి పంట కాలంలో 20,09,662 మంది రైతులు గాను రూ.289కోట్లు, 2021 వానకాలం పంట కాలములో 21,04,671 మంది రైతులకు గాను రూ.287.88కోట్లు, 2021 యాసంగి పంట కాలములో 22,05,212 మంది రైతులకు గాను రూ.291.7కోట్లు, 2022 వానాకాలం వంటకాలములో 23,03,782 మంది రైతులకుగాను రూ.293.33 కోట్లు, 287.50కోట్లు, 2022 యాసంగి పంట కాలంలో 22,09,938 మంది రైతులకు గాను రూ.287.50కోట్లు, 2023 వానకాలం పంట కాలంలో 24,04,982 మంది రైతులకు గాను రూ.294.41కోట్లు, 2023 యాసంగి పంట కాలములో 24,08,246 మంది రైతులకు గాను రూ.293.68కోట్ల చొప్పున రైతుల ఖాతాలో రైతుబంధు నిధులు జమ అయ్యాయి. ఇదిలా ఉండగా నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పరిమితిని పెంచడంతోపాటు సకాలంలో నిధులను రైతు ఖాతాలో జమ చేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయడంతో నిత్యం అనేక మంది రైతులు ప్రభుత్వ ప్రకటన కోసం నిరీక్షణలు చేస్తున్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో 25 అంశాలతో రైతుల నుంచి రైతు బరోసా నిధులు ఎన్ని ఎకరాల వరకు వేయాలో జూన్ 29 నుంచి జూలై 4 వరకు అభిప్రాయ సేకరణ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 11 సహకార కేంద్రాల పరిధిలో 8965 మంది రైతులు నుంచి అభిప్రాయ సేకరణ అధికారులు సేకరించారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార కేంద్రాల పరిధిలో సుమారుగా 2376 మంది రైతుల నుంచి బ్యాంకు సిబ్బంది అభిప్రాయ సేకరణ చేశారు.

జూలై 2న రైతు భరోసా అమలు విధివిధానాలపై డిప్యూటీ సీఎం అధ్యక్షతన సబ్ కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ కమిటీ కార్యరూపం దాల్చకపోతుండడంతో రైతు భరోసానిధుల కోసం అన్నదాతలు ఎదురుచూసిన ఆశలు అడియాశలగానే మిగిలిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను విడుదల చేసి అంశంపై మరోసారి పునర్ ఆలోచన చేసి కర్షకుల్లో నెలకొన్న గందరగోళానికి ఏ మేరకు దించుతారో వేచి చూడాల్సిందే.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, అక్టోబర్ 24 పభాతవార్త*

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్టెక్ యార్డు, వలిగొండ రోడ్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి లతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో డిసిఓ శ్రీధర్, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎఓ ముత్యాల నాగరాజు,



కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సింగిల్‌విండో డైరెక్టర్లు దుబ్బాక శశిధర్‌రెడ్డి, బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటేవం, దొడ్డి శ్రీశైలం, నాయకులు బొబ్బిళ్ల మురళి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, సుర్వి నర్సింహా, ఊదరి యాదయ్య, బొంగు మల్లేశం తదితరులున్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు భూ నిర్వాసితుల ధర్నా

*చౌటుప్పల్, అక్టోబర్ 24 పభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో నిర్మాణం చేపట్టనున్న ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోయే రైతులతో గురువారం తహశీల్దార్ కార్యాలయంలో భూ సేకరణ పత్రాల సేకరణ సమావేశాన్ని నేలపట్ల, తంగడపల్లి గ్రామాల రైతులు సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. దక్షిణ భాగంలో సేకరిస్తున్నట్లుగా ఉత్తర భాగంలో సైతం అలైన్‌మెంట్‌ను 40 కిలో మీటర్ల మేర మార్చి భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్ భూ సేకరణ అలైన్‌మెంట్ మార్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో ఉత్తరం వైపు ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 28 కిలో మీటర్లకు పరిమితం చేశారన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న భూ ధరలను అందించాలని, లేని పక్షంలో భూములకు బదులు ప్రత్యామ్నాయంగా భూములను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, దబ్బటి రాములు, బోరెం ప్రకాస్‌రెడ్డి, సందగల్ల మల్లేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, జాల శ్రీశైలం, పబ్బు శివ, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, పబ్బు శివ, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి,వెంకటేశం, నర్సింహా, మల్లయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*చౌటుప్పల్, అక్టోబర్ 24 పభాతవార్త*





చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో ఓ వ్యక్తి ఆర్థిక సమస్యలతో మానసిక ఆందోళనకు గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన సుక్క రాజు(38) గత కొంత కాలంగా అత్తవారి ఊరైన మల్కాపురంకు వచ్చి అద్దె ఇల్లు తీసుకుని భార్య ప్రియాంకతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. డిసిసిఎం డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా భార్య, భర్తల మధ్య గొడవలు జరుగు తున్నాయని, దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులతో మానసిక ఆందోళనకు గురయ్యాడు. గురువారం మధ్యాహ్నం మృతుడు తన చెల్లికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సమాచారం ఇచ్చి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో చీరతో ఫా ్యన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలురు. మృతుడి తండ్రి శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌హెచ్‌ఓ మన్మదకుమార్ పర్యవేక్షణలో కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ చల్లా యాదవరెడ్డి తెలిపారు.

## సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

*బీబీనగర్, అక్టోబర్ 24 పభాతవార్త*




నవంబర్ 3వ తేదీన బీబీనగర్‌లోని షాదీఖానాలో నిర్వహించతలపెట్టిన సిపిఎం జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి ప్రసంగించారు. సిపిఎం చేసినటువంటి ఆందోళనలు, పోరాటాలను ఈ మహాసభల్లో చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు కందాడి దేవేందర్‌రెడ్డి, ఓవల్దాస్ సతీష్, హరిక్రిష్ణ, శ్రావణ్ తదితరులున్నారు.

## మూసీ కాలువను పరిశీలన



**బీబీనగర్, అక్టోబర్ 24 పభాతవార్త** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మక్త అనంతారం–పిల్లాయిపల్లి వద్ద ప్రవహిస్తున్న మూసీ కాలువలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, ఎంపిటిసిల ఫోరం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె బాలరాజు, మాజీ ఎంపిటిసి వీరు నాయక్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోయిన్ తదితరులున్నారు.

## 3 లక్షల విలువ చేసే నల్లబెల్లం పట్టివేత

– దాడిలో పాల్గొన్న హైదరాబాద్ ఎస్టీఎఫ్ టీం



**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 24:** నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని జమ్మనకొండ తండాలో అక్రమంగా ఒకచోట నల్లబెల్లం దాసి ఉంచారనే సమాచారం మేరకు గురువారం హైదరాబాద్‌కు చెందిన ఎస్టీఎఫ్ టీం లీడర్ ఎస్.ఐ. బాలరాజు సిబ్బందితో కలిసి బెల్లం దాసి ఉంచినటువంటి గోదాంమపై దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈతనిఖీల్లో 300 కేజీల బెల్లం, 50 కేజీల అల్లం, 10 లీటర్ల నాటుసారా పట్టుబడింది. ఆంధ్రకు చెందిన గుంటూరు మాచర్లకు చెందినటువంటి కృష్ణానాయక్ అనే వ్యక్తి నాటుసారా తయారీ కోసం వినియోగించే నల్లబెల్లాన్ని అమ్మకాల కోసంన ఈగోదాంలో దాచిపెట్టి ఉంచాడు. పట్టుబడినటువంటి నల్లబెల్లం, అల్లం విలువ సుమారు 3 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. హైదరాబాద్ ఎస్టీఎఫ్ బాలరాజు సిబ్బంది, హాలియా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ కల్పన, ఎస్.ఐ. సంపత్ పాల్గొన్నారు. బెల్లం పట్టుకున్నటువంటి సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వీవీ కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్‌రావులు అభినందించారు.

## అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి : పందుల రాజు



**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 24 పభాతవార్త** మునుగోడు నియోజవకర్గంలో అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వికలాంగుల సంఘం మండల కార్యదర్శి పందుల రాజుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నియోజవకర్గంకు ప్రభుత్వం నిర్వహించిన 3500 ఇండ్లల్లో 1995 చట్టం రిజర్వేషన్లు 35 ప్రకారం దివ్యాంగులకు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి 300 ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇండ్లను ఇచ్చి వికలాంగులకు మనోధైర్యంను కల్పించాలని ఆయన కోరారు.

## గంగమూలతండాలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 24 పభాతవార్త*







సంస్థాన్‌నారాయణపురం మండలం గంగమూల తండాలో వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వసం చేసి ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్‌లను అపహరించుకెళ్లారు. ఈ మేరకు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## విద్యుత్‌షాక్‌తో కౌలు రైతు మృతి

*మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కౌలు రైతు నల్లగంతుల ఎల్లయ్య మృతి చెందాడు. గ్రామంలోని రత్నమాలకు చెందిన పొలాన్ని కౌలుకు చేస్తున్నాడు. యదావిధిగా పొలం పనులకు వెళ్లిన ఎల్లయ్య విద్యుత్ మోటర్ అన్ చేసేక్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ గురై స్పృహ కోల్పోవడంతో గమనించిన బంధువులు మిర్యాలగూడ ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించారు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపారు. మృతునికి కుమార్తెలు స్వప్న, స్వాతిలున్నారు. నిరుపేద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని తాజా మాజీ ఎంపిటిసి అవుల రజిత దేవేందర్‌రెడ్డి, గ్రామస్తులుకోరారు.



# డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటుకు కృషి

కోదాడ (ప్రభాతవార్త):

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. గురువారం కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సహచర కౌన్సిలర్లతో కలిసి సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావుని పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించారు. అనంతరం చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగ యువతీ, యువకులకు కాంపిటేటివ్ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలను గ్రంథాలయాల ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన గ్రంథాలయాలను పూర్తి డిటిజలైజేషన్ చేయుటకు శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కోదాడ గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ కోళ్ల లక్ష్మి ప్రసన్న కోటిరెడ్డి, గంధం యాదగిరి, కర్రీ శివ సుబ్బారావు, షాబుద్దీన్, లంకెల రమా నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వార్త



# అయ్యప్పల పడిపూజ

నడిగూడెం,అక్టోబర్24,ప్రభాతవార్త :



నడిగూడెం మండలంలోని రామాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమం అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వాములు, ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప లు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. మూడు గంటల పాటు పడిపూజ కొనసాగింది. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై కన్నుల విందుగా తిలకించారు. అయ్యప్పస్వామి కృపకు పాత్రులయ్యారు. శ్రీకాంత్ స్వామి గృహంలో అపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రెడ్డిపల్లి శ్రీను, పిచ్చిరెడ్డి. హనుమారెడ్డి, ఈదా శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు, మల్లయ్య, పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోదాడ (ప్రభాతవార్త):



ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ తెలిపారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను ఆపి హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియవరుస్తూ అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తున్నవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం యొక్క ఆర్సి పేపర్లు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటివి తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా, సెల్ ఫోన్, డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాన్ని నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పిఎస్ రావు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, హోంగార్డులు శ్రీను, వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

నడిగూడెం,అక్టోబర్24,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతో మంది పేదలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. వానాకాలం సీజనల్‌లో రైతు భరోసా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. యాసంగిలో అయినా రైతు భరోసా పథకాల్లో భాగంగా రైతుల ఖాతాల్లో పైకం జమ చేయాని అన్నారు. రైతులు పెట్టుబడి సహాయం అందక స్వంతంగా పెట్టుబడి పెట్టుకోవాల్సి వచ్చిందని అన్నారు. రైతు భరోసాపై రైతులు ఆశలు సన్నగిల్లుతున్నాయని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలు చేపడతామని సత్యనారాయణ అన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం

మునగాల (ప్రభాతవార్త):



మండలంలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు గురువారం ఘనంగా సన్మానించారు. మునగాల మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుత కోదాడ ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న సలీం షరీఫ్ నూతనంగా మునగాల మండల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పిడతల వెంకటేశ్వర్లుకు, గతంలో మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి నారాయణ గూడెం ప్రధానోపాధ్యాయుడిగా బదిలీపై వెళ్లిన సీతారామరాజు మండల కేంద్రంలోని స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది రాంబాబు, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కవిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటం

నడిగూడెం,అక్టోబర్24,ప్రభాతవార్త :



ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐఎం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐఎం మండల కార్యదర్శి బెల్లంకొండసత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో సీపీఐఎం మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కూలీ రేట్ల పెంపుకు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐఎం ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందని అన్నారు. అకాల వర్షాలకు చేతికి వచ్చి వరి, పత్తి పంటలు దెబ్బతిన్నందున రైతులను ఆదుకోవాలని అన్నారు. నష్టపరిహారం మంజూరు చేయాలని కోరారు. గ్రామశాఖ నూతన సీపీఐఎం సీపీఐఎం కార్యదర్శిగా పవ్వుల విజయ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఈదయ్య, శ్రీను, రామకృష్ణ, గోపాల్, ఏడుకొండలు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కళాబృందం ప్రచారం

మునగాల (ప్రభాతవార్త):



అక్టోబర్ 21 నుండి 27 వరకు పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల భాగంగా జిల్లా కేంద్రంలో సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని గురువారం మండల కేంద్రంలో పోలీస్ కళాజాత బృందం విస్తృత ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల స్మారకార్థం నిర్వహించే వారోత్సవాల్లో జిల్లా స్థాయిలో తలేసిమియా వ్యాధిగ్రస్తుల కోసం పెద్ద ఎత్తున యువకులు విద్యార్థుల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసులంతా ఒకే రోజు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శనివారం నిర్వహించే రక్తదాక శిబిరాన్ని జయప్రదం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో యువకులు విద్యార్థుల్ని చైతన్యం చేసేందుకు రక్తదాన శిబిరాన్ని జయప్రద చేసేందుకు గురువారం మండలంలో పలు ప్రాంతాల్లో తమ కళాబృందం ప్రదర్శనలతో ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క యువకుడు విద్యార్థి తప్పకుండా పోలీస్ శాఖ అమరవీరుల స్మారకార్థం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

# యువత క్రీడల్లో రాణించాలి

నడిగూడెం,అక్టోబర్24,ప్రభాతవార్త : యువత క్రీడల్లో రాణించాలని చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన మేకల సాయి, ఈ నెల 30న తమిళనాడులో జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా క్రీడాకారుడిని గురువారం సన్మానించి అభినందించారు. క్రీడల్లో రాణించేందుకు నైపుణ్యాలను పెంపొందించు కోవాలని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు తేవాలన్నారు. క్రీడల్లో రాణించాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ప్రకాష్, కరుణాకర్, శ్రీరామ్, హరీష్, బన్ని, సతీష్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోదాడ టౌన్ (ప్రభాతవార్త):



వాహనదారులు ట్రాఫిక్ నిబంధపలపే విధిగా పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సూచించారు. గురువారం స్థానిక రంగా థియేటర్ వద్ద ద్విచక్ర వాహనదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరితుల ద్వారా ప్రమాదాలు ఏర్పడినప్పుడు ప్రాణాపాయం నుండి బయట పడి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా నిబంధనలకు లోబడి వాహనాల వేగాన్ని కొనసాగించాలని, విధిగా వాహనం వెంట ఆర్సి పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఏఎస్ఐ పిఎస్ఆర్ కానిస్టేబుళ్లు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ

### హైకోర్టులో చుక్కెదురు

**నల్లగొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి మరోసారి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నల్గొండ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం అనుమతులు లేకుండా నిర్మించారని పేర్కొంటూ కూల్చివేతకు అనుమతిచ్చిన హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను డివిజన్ బెంచ్ సమర్థించింది. అయితే రూ. లక్ష జరిమానా చెల్లించాలనే సింగిల్ జడ్జి ఆదేశాలను మాత్రం పక్కన పెట్టింది. నల్గొండ మున్సిపాలిటీ నుంచి ముందస్తు అనుమతి లేకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించారనే ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే ఈ క్రమంలోనే ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని నిర్మించారని నల్లగొండ మున్సిపల్ కమిషనర్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసులను సవాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని క్రమబద్ధీకరించే విధంగా పురపాలక శాఖ అధికారులకు ఆదేశాలివ్వాలని హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ వినోద్ కుమార్ నల్గొండలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయాన్ని తొలగించాలని ఆదేశాలు వెలువరించారు. నల్గొండ లోని ఒకేకరం స్థలంలో అవసరమైన అనుమతులు లేకుండా కార్యాలయాన్ని నిర్మించి ఆపై బిల్డింగ్ భవనాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించడంపై కూడా న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. 18 రోజుల్లో నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని న్యాయమూర్తి గత నెలలో ఆదేశించారు. రూ. లక్ష జరిమానా విధించారు. అయితే నల్గొండ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయ భవనాన్ని కూల్చి వేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్కు అనుమతి ఇచ్చిన సింగిల్ జడ్జి ఆదేశాలపై ఆపార్టీ హైకోర్టు డివిజన్ బెంచ్ను ఆశ్రయించింది. అయితే ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ఉన్న అనధికార నిర్మాణానికి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012 కూడా బీఆర్ఎస్ భవనాన్ని రక్షించడానికి అనుమతించవని పేర్కొంది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ సమర్థించింది. అయితే రూ. లక్ష జరిమానా చెల్లించాలన్న ఆదేశాలను మాత్రం పక్కన పెట్టింది. బీఆర్ఎస్ పిటీషన్‌పై విచారణను ముగించింది.




# సిమెంటు పరిశ్రమ ఏర్పాటుపై హోరెత్తుతున్న నిరసనలు



### రోజు రోజుకూ ఉధృతమవుతున్న ఆందోళనలు
### ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకించిన అన్ని పార్టీల నాయకులు
### ఎట్టి పరిస్థితుల్లోను కంపెనీ ఏర్పాటును అడుకుంటామంటున్న అఖిలపక్ష నాయకులు

**రామన్నపేట, అక్టోబరు24 ప్రభాతవార్త** మండల శివారులో ఏర్పాటు చేస్తున్న అంబుజా సిమెంటు కంపెనీని ఈ ప్రాంతంనుండి తరలించాలని డిమాండు చేస్తూ అఖిలపక్ష నాయకులతో పాటుగా మండల ప్రజలు ఏకాభిప్రాయంతో రోజు రోజుకూ ఉధృతంగా పోరాడుతున్నారు. ఇటీవల జిల్లా అడిషనల్ కలెక్టర్ జరిగిన ఫ్యాక్టరీ నిర్మాణంపై పర్యావరణ అనుమతుల ప్రజాభిప్రాయ సేకరణలో మండల వ్యాప్తంగా వందలాదిమంది రైతులు, ప్రజలు నల్లజెండాలు, ప్లకార్డులు చేతపట్టుకుని తమ నిరసనను వ్యక్తపరిచారు. భవిష్యత్‌తరాలకు ఈ కంపెనీ వలన తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, ప్రశాంతంగా జీవనం గడుపుతున్న మండల ప్రజలు, రైతులు, చేతివృత్తుల వారు సిమెంటు పరిశ్రమతో ధుర్భరమైన పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఈ కంపెనీని అడ్డుకుంటామని ఈ ప్రాంతవాసులు తెగేసి పోరాటానికి సిద్ధమవుతున్నారు. అంబుజా సిమెంటు కంపెనీ ఏర్పాటు చేయదలిచిన స్థలం నుండే పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి వెళ్తుంది ఫ్యాక్టరీ నిర్మాణంతో ఈ రెండు కాల్వలు కలుషితమై భూగర్భజలాలు తాగు, సాగునీటికి పనికిరాకుండా పోతాయని స్వఛంద సంస్థలు, అన్ని వర్గాల కులసంఘాలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. కాగా ఎట్టి పరిస్థితులలోనూ సిమెంటు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోనివ్వమని, అలాగే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నాయకులు ప్లకార్డులు చేపట్టి ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని కూడా అందించారు. స్థానిక నేతలు నకిరెకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను కలుసుకుని తమగోడును తెలపగా ఆయన కూడా కంపెనీ ఏర్పాటును ఆపడానికి ప్రజలతో కలిసి పనిచేస్తానని ప్రజాశ్రేయస్సు కోసం ఎంతవరకైనా వస్తానని నాయకులకు భరోసాను కల్పించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో నుండి ప్రవహిస్తున్న మూసీ కాల్వ మురికితో ఇబ్బందులు పడుతుంటే మరో పక్క అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ వెదజల్లే కాలుష్యంతో ఇక్కడి ప్రజలు మరింత అవస్థలు పడాల్సివస్తుందని అఖిలపక్ష నాయకులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. మురికి మూసీతో చర్మసంబదిత, కాలేయ సంబంధించిన వ్యాధులతో బాద పడుతుంటే, ఇప్పుడు ఈ కంపెనీ కాలుష్యంతో శ్వాసకోశ, కళ్ళసంబందిత వ్యాదులకు గురికావాల్సి వస్తుందని, ఈ కంపెనీ ఏర్పాటును అడ్డుకుంటామని నాయకులు హెచ్చరిస్తున్నారు.



**వేమవరపు సుధీర్‌బాబు,...** జనంపల్లి మాజీ ఎంపీటీసీ; ఫ్యాక్టరీ ఏర్పాటు వలన ఉపాధి మాట దేవుడెరుగు ఉన్న తాలుకు పాడి పంటలు దెబ్బతినటమే కాకుండా తీవ్రమైన వాయు కాలుష్యంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారినపడటం ఖాయ మమని, ఈ కంపెనీ ఏర్పాటును అడ్డుకుంటున్న వారిని పోలీసులచే బెదిరింపులకు గురిచేయడం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అరెస్ట్ చేయడం సమంజసం కాదని ఎట్టి పరిస్థితులు ఎదురైనా ఎన్ని బెదిరింపులకు పాల్పడిన కంపెనీ ఏర్పాటును అడ్డుకుని తీరతామని హెచ్చరించారు.



**వనం చంద్రశేఖర్, .,** యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి; రామన్నపేట పట్టణంలో ఏర్పాటు చేస్తున్న సిమెంటు ఫ్యాక్టరీతో దగ్గర్లో ఉన్న పద్మశాలి కాలనీ, ఎంప్లాయీస్ కాలనీ, రైల్వే కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అలాగే ఈ ప్రాంతం చుట్టుప్రక్కల ఉన్న సుమారు 12గ్రామాల ప్రజలు కంపెనీ కాలుష్యం బారినపడే ప్రమాదం పొంచిఉంది. ఇలాంటి దుర్భరమైన జీవితాలు మాకొద్దు ఎలాంటి పరిసస్థితులలోను అధికారులు కంపెనీ ఏర్పాటును నిలుపుదల చేయాలన్నారు.



**మీర్జా ఫజల్‌బేగ్,.....** తెలుగు యువత నాయకులు; మండలం లో ఎక్కువశాతం చేనేత కార్మికులు, చేతివృత్తుల వారు ఉంటారు ఈ ప్రాంతం లో ఉన్న కాల్వలు ఈ కంపెనీ ఏర్పాటుతో కాలుష్యంతో విషతుల్యంగా మారే ప్రమాదం ఉందని, జనావాసాల నడుమ ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం ఇక్కడి వారి భవిష్యత్తు తరాలను అంధకారంలోకి నెట్టడమేనని ఇప్పటికైనా అధికారులు స్పందించి కంపెనీ నిర్మాణాన్ని నిలిపివేయాలని లేని యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.




## సదర్ నిర్వహణకు యాదవుల భేటి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణంలో సదర్ సమ్మేళణం నిర్వహణకు మండలంలోని యాదవ పెద్దమనుషులంతా సమావేశమై సదర్ నిర్వహణకు కార్యాచరణపై చర్చించడానికి ఈ నెల 26న పట్టణ కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ బంక్ వెనుక దోసపాటి ప్రసాద్ రౌస్ మిల్లు వద్ద సమావేశం కావాలని పిలుపునిచ్చారు నార్కట్‌పల్లి సదర్ సమ్మేళణ కమిటీ సభ్యులు కోరారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య, వెంకన్న,మట్టిపల్లి శ్రీనివాస్,దొండ రమేష్, మేడబోయిన రాంబాబు, నర్సింహ్మా, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పోలీసుల అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్లగొండ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాదాపు 100 మందికి పైగా రక్తదానం చేశారు.1టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ ల పిలుపుమేరకు ఆపద్బాంధవ్ ఫౌండేషన్ నుండి దాదాపు 15 మంది సభ్యులు రక్తదానం చేశారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, డిఎస్పీ కె.శివరాం రెడ్డి, ఆపద్బాంధవ ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశి కుమార్, ఉపాధ్యక్షుడు పొట్టపంగి గణేష్, రవీందర్ , రామోజు శ్రీకాంత్, బాజ అరుణ్, జక్కల స్వప్న, అరవింద్, ప్రహలాద్, దేవిద్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



ఈ నెల 26 నుండి 29 వరకు తమిళనాడు ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వేదికగా జరగనున్న అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిబ కనబరచాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.గురువారం ఎంజియుకు ప్రతినిధ్యం వహించబోయే జట్టును ఆయన కలుసుకుని అబినందించారు.ఈ జట్టుకు మేనేజర్‌గా వై.శ్రీనివాస్ రెడ్డి, కోచ్‌గా నారాయణ వ్యవహరించనున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చండూరు,4అక్టోబర్,ప్రభాతవార్త:**

రైతు సేవా సహకార సంఘం చండూరు ఆధ్వర్యంలో మండలంలో అంగడిపేట, చండూరు, కొండాపురం,తెరటుపల్లిలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ, ఆర్డివో సుబ్రమణ్యం ప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరే గ్రేడ్‌కు 2302 రూపాయలు, బి గ్రేడ్‌కు 2300 రూపాయలను , సన్నరకం వడ్లకు 500 రూపాయల బోనస్ పొందాలని అన్నారు.రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం తెలిపిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాంరెడ్డి,తహసీల్దార్ దశరథ, ఏవో రేవతి, ఏఈవో నాగార్జునన, సంఘం డైరెక్టర్లు గండమల్ల శ్రీనివాస్, కట్ట భిక్షం, బోడ ఆంజనేయులు, మొగుదాల



దశరథ, చింత శకుంతల, మిట్టపల్ల రాజు, డోలె నర్సాజి ,గిరి ,సత్తయ్య,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు, బాణావత్ ఘాసిరాం, దుబ్బాక రాములు, సంఘం సిబ్బంది, దోటి వెంకటేష్ యాదవ్,అనంత చంద్రశేఖర్,కారింగు రామ్మూర్తి, ,రైతులు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.




# గుండ్లపల్లి గ్రామానికి వీధిలైట్లు

**చండూరు రూరల్24అక్టోబర్,ప్రభాతవార్త:**



భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి నిధులనుండి ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో గుండ్లపల్లి గ్రామానికి 28 వీధిలైట్లను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ బూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటి మెంబర్ కాసాల పాండురంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వందనపు నరేందర్, మహేశ్వరం శేఖర్,అనిమల్ల రామలింగం, యామన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపికి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

..చెరకు లింగం గౌడ్



**మర్రిగూడ,24అక్టోబర్,ప్రభాతవార్త:** గొప్పలు చెప్పుకుంటున్న ,రైతులను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ విమర్శించారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రైవేట్ వ్యక్తులు 1800 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని , 2300లకు కొనవలసిన ధాన్యాన్ని ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కైందని దీంతో రైతులు 400రూపాయలు మోసపోతున్నారని అన్నారు.బోనస్ ఇస్తానని ఇవ్వలేదని, రైతుబంధు,రైతు రుణమాఫీ ఏఒక్కటీ సకాలంలో ఇవ్వకుండా రైతులను బజారున పడేసిందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కెసిఆర్ ప్రభుత్వం రైతులను అన్ని రకాల ఆదుకున్నారని అన్నారు.నామమాత్రం సిసిఐ ఓపెనింగ్‌తో పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఇంతవరకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ,పత్తిరైతులు కూడా ప్రైవేటువారి చేతిలో మోసపోతున్నారని అన్నారు .వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# ఆర్టీసి బస్సు ఆకస్మిక తనిఖీ

...డిఎం రమేష్



**చింతపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద దేవరకొండ డిపో మేనేజర్ రమేష్‌బాబు గురువారం బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్సు ప్రయాణం ఎంతో సురక్షితంగా ఉంటుందని అన్నారు. టికెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని ప్రయాణికులకు సూచించారు.ఆర్టీసి బస్సుల రాకపోకలు, రిజర్వేషన్ ,తదితర అంశాలపై అవగాహన పొందడానికి ఆర్టీసి పొందు పరిచిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.స్థానిక బస్టాండ్ వద్ద ప్రైవేట్ వాహనాలు నిలపరాదని ఆయన అన్నారు.ఆయన వెంట సిఐ(జనరల్) ఉపేందర్, టిఐటియు 3 దీప్లాల్,డ్రైవర్ ఇద్దయ్య, ఉన్నారు.

# నేడే మీట్ ఎస్పీ కార్యక్రమం

...ఎస్ఐ యాదయ్య



**చింతపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజలవద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా శుక్రవారం చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ శరత్‌చంద్రపవార్ విచ్చేసి బాధితుల ఫిర్యాదులను పోలీస్ స్టేషన్‌లోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలపై ఎస్పీని స్వయంగా కలిసి ధరఖాస్తులు సమర్పించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోడి శ్రీనివాసుకు ఘన సన్మానం

**నాంపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:**



గత 10 సంవత్సరాలుగా సామాజిక రంగంలో ముందుంటూ ,ఈ ఏడాది గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది నిరుపేదలకు సహకారాలు అందిస్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీగ్లోబల్ పీస్ అవార్డును అందించి ఘనంగా సన్మానించారు.ఆయనను ఆయన సేవలను గుర్తించి తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు హైద్రాబాద్‌లోని సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఈ అవార్డును శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్,రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్,బిసి కమీషన్ రాష్ట్ర అధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా నాంపల్లి గాంధీజి పాఠశాలలో గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో తాను చేసిన పలు సామాజిక సేవలతోపాటు గత 10 సంత్సరాలుగా వివిద రకాలుగా పేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు తనను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ఉపాద్యాయులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార సొసైటీపై గ్రామస్తుల ఫిర్యాదు

...అధిక ధరలకు చేపలు అమ్మకం

...ఇష్టారాజ్యంగా ఫీడర్ చానల్ మూసివేత

...ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**చింతపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి గ్రామంలో సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో చిన్న చెరువు ,పెద్ద చెరువులు ఉన్నాయి.కాగా వీటిలో పట్టిన చేపలను మండల మత్స్యకారుల సొసైటీలో కెసి చేపలు 100 రూపాయలకు అమ్మాల్సిందిగా నిర్ణయించారు.ఇదిలా ఉండగా, చింతపల్లి గ్రామానికి చెందిన దళారి కెజి చేపలు 300 రూపాయలకు అమ్ముతున్నట్లు చింతపల్లి ఎమ్మార్వో రమాకాంత్ శర్మకు గ్రామ ప్రజలు గురువారం వినతి పత్రం అందించారు.ఈ చెరువుల్లో పట్టిన చేపలు విక్రయించేటప్పుడు గ్రామస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తరువాత దళారులకు విక్రయించాలని వారు డిమాండ్ చేశారు.ఇట్టి మత్స్యకార సొసైటీ నిర్ణయాన్ని తుంగలో వారి ఆదేశాలు పాటించకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా ప్రధాన బ్రిడ్జి వద్ద కంచె ఏర్పాటు చేయగా, చెత్త పేరుకుపోయి వాగులో నీరు చెరువులోకి వెళ్లకుండా బ్రిడ్జి కుంగే ప్రమాదం ఉందని వాపోయారు.ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి అట్టి చేపల వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# ప్రభుత్వం సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**మర్రిగూడ,24అక్టోబర్,ప్రభాతవార్త:**




రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో తీవ్రంగా నష్ట పోతున్నారని, మధ్య దళారులను ఆశ్రయించి మోసపోతున్నారని రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయకుండా పత్తిని కొనుగోలు చేయకపపోవడంతో పత్తి రైతులు మధ్యధళారులను ఆశ్రయించి తక్కువ ధరకు పత్తిని అమ్ముకుంటున్నారని అన్నారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో వారు నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే సిసిఐ కేంద్రాలను ఏర్పాటు పత్తిని కొనుగోలు చేయాలని, మద్దతు ధరను 8500 రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలతో నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జక్కల అంజయ్య,యాదయ్య,కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**నాంపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:**

టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ ఖమ్మం,వరంగల్ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు.నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మోడల్ స్కూల్ ,కెజిబివి ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల ప్రచారం కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గేర నరసింహ మాట్లాడుతూ గత ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా విశిష్ట సేవలు అందించిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు సిలువేరు నారాయణ, మండల భాధ్యులు జింకల సత్యనారాయణ,సీనియర్ నాయకులు పల్లేటి వెంకటయ్య, సైదులు,తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యరాజ్య సమితి బాధ్యత గురుతరమైంది

డా.బెల్లి యాదయ్య

**నకిరేకల్ 24 ప్రభాతవార్త** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకోని డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు బెల్లి యాదయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య శాంతి సామరస్యాలు కాపాడి, సరిహద్దు తగాదాలు పరిష్కరిస్తూ విశ్వ ప్రభుత్వంగా దేశాలన్నిటిని సుస్థిరాభివృద్ధి దిశగా నడిపే సంస్థగా గొప్ప సంస్థగా ఐక్యరాజ్య సమితిది గురుతర బాధ్యత అని అన్నారు. ఈరోజు ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లాడారు. రెండు ప్రపంచ యుద్ధాల్లో తీవ్ర విధ్వంసం నష్టాలను చవి చూసిన ఫలితంగా ప్రపంచ దేశాలన్ని ఐక్య సంఘటనగా ఉండేందుకు శాంతి స్థాపనా లక్ష్యంతో ఏర్పడ్డ ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం తర్వాత మరో ప్రపంచ యుద్ధం జరగకుండా వ్యవహరించగలిగిందని ఆహారం, ఆరోగ్యం, పర్యావరణం, విద్య తదితర రంగాల్లో విశిష్టమైన సేవలు చేస్తుందని వీటో అధికారంతో ఆధిపత్యం చెలాయిస్తున్న ఐదు అగ్ర దేశాలకు ధీటుగా ఎదుర్కో గల సత్తా గల భారత దేశానికి భద్రతా సమితిలో సరైన స్థానం కల్పించాలని దీర్ఘకాలికంగా కలహించుకుంటున్న ఆయా దేశాల మధ్య రగులుతున్న వివాదాల చోద్యం చూస్తూ ఉండకుండా నిజమైన మధ్య వర్తిత్వం నడుపుతూ కలహాలను నివారించినప్పుడే ప్రపంచ పెద్దగా గౌరవం పొందగలరని ఐక్యరాజ్య సమితి విధి నిర్వహణను డా.బెల్లి యాదయ్య విద్యార్థులకు గుర్తు




చేశారు. అధ్యాపకులు మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాలుగా ఐక్యరాజ్య సమితి పేదరిక నిర్మూలనకు నిరాయుధీకరణకు మానవ హక్కుల పరిరక్షణలోను చెప్పుకోదగ్గ సేవలను అందిస్తుందని ప్రస్తుతం ఉక్రెయిన్, రష్యా, పాలస్తీనా, ఇజ్రాయిల్, భారత్ చైనా వంటి దేశాల మధ్య వెల్లానుకున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సభా కార్యక్రమానికి రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు మధుసుదన్‌రెడ్డి అనుసంధాన కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శంకర్, నర్సింహచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తిక్, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్య సమితి అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఉత్తమ వ్యాస రచయితలుగా ఎంపికైన ఐదుగురు పవిత్ర, లోకేష్, నవీన్, గణేష్, శ్రీకర్‌లకు ప్రధానాచార్యులు బహుమతులు ప్రదానం చేశారు.




# గత అసెంబ్లీ ఎన్నికల్లో తరిమి ఇంటికి పంపించిన బుద్ధి రాలేదు

*నకిరేకల్ 24 ప్రభాతవార్త*

నకిరేకల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలపై మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన దైద రవిందర్. ఈ సందర్భంగా రవిందర్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు గత అసెంబ్లీ తరిమి ఇంటికి పంపించిన కూడా బుద్ధి మానుకోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ భూములకు కేటాయింపుకు సహకరించింది చిరుమర్తి లింగయ్య కాదా దీనికి ఏమి సమాధానం ఇష్టానుసారంగా మాట్లాడడం చూస్తే గాదరి కిషోర్‌కు పిచ్చి లేసిందని అనిపిస్తుంది ఆయనను బిఆర్ఎస్ నేతలు తక్షణమే పిచ్చాసుపత్రిలో చూపించాలని డిమాండ్ చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచేలా తమ పాత్రను పోషిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేస్తున్న పరుష పద జాలాలను మానుకోవాలి బూతులలో పిహెచ్‌డి ఇచ్చారా అని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గాదరికి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రజలు తగిన బుద్ధి



చెప్పక తప్పదు అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డికి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవిందర్‌రెడ్డి, ఎం.డి.యూసఫ్, సిహెచ్ రాజశేఖర్, వండిపాక నక్ష సత్, మహేష్, సతీష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా జరిగింది

**బయటి వ్యక్తులను కొనుగోలు చేసి తీసుకువచ్చారు; మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**రామన్నపేట, అక్టోబరు24 ప్రభాతవార్త** రామన్నపేటలో నిర్మాణం చేపట్టనున్న అంబుజా కంపెనీ ఏర్పాటుపై ఇటీవల చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా జరిగిందని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం స్దానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియోజకర్గానికి రెండు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన తానునా అభిప్రాయం తెలియజేయడానికి ఘటనా స్దలానికి వెళుతుండగా మార్గ మద్యంలో ఆపి జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిప్పారని, అక్రమ అరెస్ట్ చేసినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంటు పేరుతో 100కోట్ల రూపాయలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాలుష్య కారకమైన ఈ కంపెనీకి అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆరోపించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చుమని ఆదాని కపంపెనీకి అప్పుజెప్పి పేదల ఇండ్లు కూలుస్తూ పెద్దల భవనాలను కట్టడంకోసేమేనని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర తీసుకున్న సిమెంటు ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేసుకుని అదానిని ఈ రాష్ట్రం నుండి తరిమికొట్టి మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చిరుమర్తి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఆరెస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేష్, కంభంపాటి శ్రీనివాస్, మర్రి జలేంధర్‌రెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, సాల్వేరు అశోక్, దోమల సతీష్, కూనూరు ముత్తయ్య, గొరిగె నర్సింహ, ఎం.డి ఆమేర్, జాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల దర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 24, ప్రభాతవార్త:*




ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసాన్ని నిరిసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న మాదిగల ధర్మ యుద్ధం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ పిలుపునిచ్చారు. ఈనెల 29న జరిగే సభకు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివశంకర్ మాదిగ, జిల్లా నాయకులు నోముల పురుషోత్తం మాదిగ, బొజ్జ దేవయ్య మాదిగ, ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, మేడి స్వామి మాదిగ, వంటె పాక కిరణ్ మాదిగ, వంగూరి రాంప్రసాద్ మాదిగ, కొమ్ము శ్రీను మాదిగ, రుద్రవరం దశరథ మాదిగ, మేడి స్వామి మాదిగ, రుద్రవరం శ్రీకాంత్ మాదిగ, రుద్రవరం నవీన్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం నుండి మూసి నదిని కాపాడలని సిపిఐ డిమాండ్

*చిట్యాల, అక్టోబర్ 24, ప్రభాతవార్త:*

కాలుష్యం భారిన పడకుండా మూసి నదిని కాపాడవలసిన బాధ్యత పాలకులపైన ఉందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాలో రెండవ సాగునీటి ప్రాజెక్టు అయిన మూసి నదిలోకి హైదరాబాద్, రంగారెడ్డితోపాటు నల్లగొండ జిల్లాలలోని పరిశ్రమల కాలుష్యం, వ్యర్థ జలాలను వదలడం వల్ల పండించిన పంటలే విషయంగా మారి ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారాయని అన్నారు. మూసి నీటిని శుద్ధి చేసేందుకు మూసి నది పరివాహక ప్రాంతంలో జిల్లాలో నాలుగు సీనరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడిగా సైదులు, మండల సహాయ కార్యదర్శి జిలా సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు బొలుగురు లింగయ్య, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, రావుల చిన్న వెంకన్న, దండిగ నరసింహా




# పోలియో రహిత సమాజం కోసం కృషిచేయాలి - శ్రీహరి ఆదిత్య

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త*



పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా॥శ్రీహరి ఆదిత్య అన్నారు. గురువారం ప్రపంచ పోలియో నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పోలియో వ్యాక్సిన్ రూపొందించిన రాబర్ట్ సాబిన్ మరియు జోనస్ సాల్క్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. పోలియో నివారణ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు పరచాలని, వైద్య సిబ్బందికి పిల్లల తల్లిదండ్రులు కూడా సహకరించి తమ పిల్లలకు పోలియో సోకకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. 29 మంది ఆశా కార్యకర్తలకు ఆశ దినచర్య రిజిస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి బడుగు శ్రీరాములు, ఆశ నోడల్ పర్సన్ ఎం.వెంకటమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.చంద్రకళ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టు సాగు ఎంతో పదిలం - అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ సెరికల్చర్ ముత్యాలు

*గరిడేపల్లి,అక్టోబర్ 24 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రత్యామ్నాయ పంటగా పట్టు సాగు రైతులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని నల్గొండ,రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ సెరికల్చర్ ముత్యాలు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పట్టు పురుగుల పెంపకం చేపడుతున్న రైతులకు ములుగులోని కేంద్రియ పట్టు పరిశోధన కేంద్రం ఆర్థిక సహాకారంతో మూడురోజుల రైతు శిక్షణా శిభిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితులలో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అటువంటి ప్రత్యామ్నాయ పంటలలో రైతులకు పట్టు పురుగుల పెంపకం ఎంతో పదిలమని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటగా మల్బరీ రైతులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈరకమైన సాగుతో రైతులకు మంచి ఆదాయం లభిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పట్టు ఉత్పత్తి మార్కెటింగ్ అంశాలపై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కెవికె ద్వారా ఈ పంట నైపుణ్యంపై రైతులకు శివక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని పట్టు రైతులకు ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ద్వారా తగిన సహాకారం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రిన్స్ పల్ సైంటిస్టు డాక్టర్ వినోద్ యాదవ్ మాట్లాడుతు దేశంలో 65వేల టన్నుల పట్టు ఉత్పత్తి డిమాండ్ ఉండగా కేవలం 39వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతుందని, దీంతో పట్టు సాగు చేపట్టిన రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. పట్టు సాగుపై ఉన్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కెవికె పట్టు పరిశ్రమ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మాధురి రైతులకు పట్టు సాగులోని మెలకువలను వివరించారు. ఆసక్తి గల రైతులందరు పట్టు సాగు చేపట్టి ఆర్థికంగా మంచి పలితాలను సాధించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గడ్డిపల్లి కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్,డాక్టర్ ఉషారాణి, డాక్టర్ రాఘవేందర్, టెక్నికల్ అధికారులు కెవికె శాస్త్రవేత్తలు,ఆదర్శ్, నరేష్‌లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.






# 27న జరిగే మహా రుద్రాభిషేకానికి ఏర్పాట్లు పూర్తి

## - రక్షణ ఏర్పాట్లను సూచించిన సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 27న నిర్వహించే మహా రుద్రాభిషేకానికి నిర్వహణ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రుద్రాభిషేకం ప్రశాంతంగా జరిగేందుకు భక్తులకు అసౌకర్యం కలగకుండా బారికేడ్లు, విఐపి గ్యాలరీ, పార్కింగ్ స్థలం, భక్తులు కూర్చునేందుకు షామియానాలు తదితర ఏర్పాట్లు పనులు గురువారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటి సభ్యుడు ఎడ్ల విజయ్ మాట్లాడుతూ లోక కళ్యాణం, సంక్షేమం కోసం నిర్వహించే మహా రు ద్రాభిషేకంలో భాగంగా 45 మంది నాగ సాధువులచే 8 అడుగుల మట్టి శివలింగాన్ని ఏర్పాటు చేసి అశేష భక్త జన సమూహం మద్య పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో భాగంగా మహిళ భక్తులు ఇక్కడ ఏర్పాటు చేసిన డ్రమ్ములలో ప్రతి ఒక 2రు బిందెలతో నీళ్లు తెచ్చి పోయాలని ఈ జలాన్ని మహా రుద్రాభిషేకం పూజల్లో ఉపయోగిస్తారని నీళ్లు అందిస్తే శివుని అనుగ్రహం పొందవచ్చని తెలిపారు. అలాగే రుద్రాభిషేకం స్థలాన్ని సిఐ జి.చరమ ందరాజు పరిశీలించి కమిటి సభ్యులకు ఏర్పాట్ల విషయంలో, పార్కింగ్ విషయంలో సూచనలు చేయడం జరిగింది. పోలీస్ శాఖకు రుద్రాభిషేకం కార్యక్రమాన్ని జి ల్లా అధికారుల ఆదేశం మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం

*తిరుమలగిరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని గడిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో పడిన కష్ట నష్టాలు చర్చించుకుని ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. తెలంగాణ సాధించుకునేందుకు భార్యబిడ్డలు కుటుంబాలను వదిలి ఎన్నో కేసులలో ఇరుక్కొని ఆర్థికంగా నష్టపోయి తెలంగాణ సాధించుకుంటే తమ పిల్లల భవిష్యత్తు, తమ భవిష్యత్తు బంగారమవుతుందని ఆశతో ఎంతో కష్టనష్టాలకు వచ్చిన ఉద్యమకారులుగా పోరాడితే నేడు తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపాలిటీలో ఎవరు లేని అనాధగా మిగిలిపోయారని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన కూడా ఉద్యోగాలు లేవు. దీంతో ఉపాధి కరువై కుటుంబ పోషణ కోసం రోడ్డున పడుతున్న పట్టించుకునే ప్రభుత్వాలే లేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు దెబ్బలకు తట్టుకోని కేసులు, జైలు పాలై జీవితాలను త్యాగాలు చేస్తే భోగాలు ఎవరు అనుభవిస్తున్నారని ప్రశ్నించారు. ఆనాటి ఉద్యమ సమయంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారున్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆట పాట మాటలతో సబ్బండ వర్గాలను ఏకం చేసి అహర్నిషలు కొట్లాడితే ఇవాళ తెలంగాణ ఎవరు పాలైందని ప్రశ్నిస్తున్నారు. ఈ నెల 27న ఆదివారం తిరుమలగిరిలో నియోజకవర్గ స్థాయి ఉద్యమకారుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థానక అధ్యక్షులు సామ అంజిరెడ్డి, కోతి మాధవి, ఉద్యమకారులు పేరాల యాదగిరి, బైరెడ్డి ఏసిరెడ్డి, ఎం.డి.రహ్మాన్ అలీ, వేల్పుల నర్యయ్య, పాక సోమయ్య, రాంకుమార్, కొత్తగట్టు యాకయ్య, గడ్డం ఉదయ్, కళాశ్రీ ప్రవీణ్, మొల్గురి రామకృష్ణ, కొండ మహేష్, గొడిశాల శ్రీను, గఫార్‌ఖాన్, వీరనారి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*ప్రభాతవార్త , సూర్యాపేట :*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం వ్యాప్తంగా 30 మంది లబ్ధిదారులకు సియంఆర్‌యఫ్ చెక్కులను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



# మైనింగ్ అధికారి పరిశీలన

*మోతె,24అక్టోబర్,ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మండలంలో ఇసుక రీచ్‌ల ఏర్పాటు కొరకు మైనింగ్ ఆర్‌ఐ వసుమతి గురువారం మండలంలోని నరసింహాపురం వద్ద పాలేరు వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మండలంలో ఇసుక రీచ్‌లను ఏర్పాటు



చేయాలని , వాగులో నీరు ప్రవహిస్తుండటంతో నీరు తగ్గిన తరువాత వాగులో ఏ మేరకు లభిస్తుందో పరిశీలించి రీచ్‌లను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లింగయ్య,అసిస్టెంట్ హైడ్రాలజిస్ట మహ్మద్ సోఫియానుద్దీన్,ఆర్‌ఏ మన్సూర్ అలీ, జూనియర్ అసిస్టెంట్ నాగయ్య,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ చేయడం కృష్ణమాదిగకు ఇష్టం లేదు

## ...డా.పిడమర్తి రవి

*మునుగోడు,24అక్టోబర్,ప్రభాతవార్త:*

రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించి జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాదిగ జెఏసి నియోజకవర్గ ఇన్చార్జ మేడి చంద్రస్వామి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ భవనంలో ఏర్పాటు చేసిన మునుగోడు నియోజకవర్గంలో మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ



వర్గీకరణ చేయడం కృష్ణమాదిగకు ఇష్టం లేదన్నారు.ఎస్సీ వర్గీకరణ బిజెపితో చేయించుకుని రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు.గత 30 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఎబిసిడి వర్టీకరణకు ఉధ్యమం ప్రస్తుతం ఉన్నటువంటి మాదిగల జనాభాకు తేడా ఉందని ,రాష్ట్రంలో 12శాతం రిజర్వేషన్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణపై అడుగులు ముందుకు వేసిన సిఎంను మాదిగ ద్రోహి అనడం సరైందికాదన్నారు.రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ చేయడం ఖాయమన్నారు.దేశవ్యాప్తంగా వర్గీకరణపై కృష్ణ మాదిగ ఎందుకు బిజెపిపై మాట్లడటంలేదని అన్నారు.ఉధ్యమాలు బిజెపిని బలోపేతం చేయడానికే అని, నిజానికి వర్గీకరణ దేశవ్యాపంగా అమలుపై లేదన్నారు. ఇప్పటికైనా కృష్ణమాదిగ మాదిగ జాతి ప్రజలకోసం బిజెపిపై ఒత్తిడి చేయాలని అన్నారు.మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌కోసం మాదిగ జెఏసి విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షులు కూరుపాటి సుదర్శన్,ఇరిగి గురునాథం, జెఏసి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క హేమంత్, జోగు గణేష్, దేవరకొండ నరేష్, జంగయ్య, అందుగుల కృష్ణ,దావల గణేష్, ఎర్ర గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కలెక్టర్‌కు వినతి

## -తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వారి సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజ్ గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండాగేకు యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు, సంస్థాన్ నారాయణపురం, పిఎసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి, నాయకులు దోనూరి నర్సిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిపై స్థాయిని మరిచి విమర్శిస్తే సహించం

**గాదరి కిషోర్‌పై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు**

**సంస్కారహీనంగా మాట్లాడితే ఇంటికొచ్చి కొడతాం**

**మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు**

**అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చి పట్టి మాట్లాడుతున్నారు.**

**వ్యతిరేకత ఉంటే నిరసనలు, ధర్నాలు చేయండి**

**సిమెంటు ఫ్యాక్టరీకి మంత్రికి ఏమి సంబంధం**

**మంత్రిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి**

**లేని పక్షంలో తగిన గుణపాఠం చెప్తాం**

**డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్**

*నల్లగొండ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ మాజీ నేతలు మతిస్థిమితం కోల్పోయి సంస్కారహీనంగా మాట్లాడుతున్నారని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా దోచుకొని దాచుకున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు ప్రాజెక్టుల పేరుతో కోట్లు దండుకున్నారని ఆరోపించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మంత్రి కోమటిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గాదరి కిషోర్ బతుకేంటో అందరికి తెలుసని అన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమి కొట్టిన కేటీఆర్, కేసీఆర్ మెప్పుకోసం మంత్రులపై స్థాయి మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఇకనైనా సంస్కారహీనంగా మాట్లాడడం మానుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గంలో సిమెంటు ఫ్యాక్టరీకి సంబందించి జరుగుతున్న సంఘటనలు వేరు ప్రేస్ మీట్‌లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడిన విషయాలు వేరని అన్నారు. ఎప్పుడో జరిగిన సంఘటనలతో పాటు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేశాడని, సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన తర్వాత గాదంరి కిషోర్ లాంటి కొంత మంది ఎమ్మెల్యేలు గెలుపొందారని అన్నారు. దీంతో తాము మా ప్రాంత వ్యక్తి ఎమ్మెల్యేగా గెలుపొందాడని సంతోషపడ్డామని వివరించారు. కానీ గాదరి కిషోర్ గత ఎన్నికల్లో ఓటమి తర్వాత స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నాడని అన్నారు. మూసి ప్రక్షాళనతో నల్గొండ ప్రజలకు మేలు జరుగుతుందని, కానీ ప్రతిపక్ష నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికైనా గాదరి కిషోర్ చేస్తున్న అసత్య ఆరోపణలు, వ్యక్తిగత విమర్శనలు మానుకోవాలని, లేనిపక్షంలో ఇంటికొచ్చి కొడతామని హెచ్చరించారు.

నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడులు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కంచరన్ల భూపాల్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని, మీ భాష మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల చేతిలో తన్నులు తప్పమన్నారు. గత 10 సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా అధికారం కోల్పోయిన తర్వాత సిగ్గు, శరీరం లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో ప్రజా వ్యతిరేక విధానాలపై ఎలాంటి నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన పోలీసులు అరెస్టుచేసేవారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన సాగిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎలాంటి నిర్బంధాలు లేవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధుల బతుకులేంటో, వారు చేసిన అవినీతి దందాలేంటో మాకు తెలుసునని స్పష్టం చేశారు. స్థాయిని మరిచి, వ్యక్తిగత విమర్శలు చేస్తే ఇంటికొచ్చి కొట్టడం ఖాయమని అన్నారు. గతంలో జిల్లా ప్రాజెక్టుల గురించి, డబల్ బెడ్‌రూమ్‌లు ఇతర అభివృద్ధి పథకాలపై నోరు మెదపని సన్నాసులు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మీ భాష మార్చుకోకపోతే మా దమ్మేంటో చూపిస్తామని పేర్కొన్నారు.

నల్గొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై సంస్కారహీనులు, చిల్లర ఎదవలు స్థాయిని మరిచి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఏమి చేయలేని దద్దమ్మలు అధికారం కోల్పోయిన తర్వాత నోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఎవరికి ఏ కష్టం వచ్చినా వెన్నంటి ఉంటాడని అన్నారు. అలాంటి వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేసిన గాదరి కిషోర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొజ్జ శంకర్, జూలకంటి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బుర్రి యాదయ్య, ఏర్పుల రవి, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, కిన్నెర అంజి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్ పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, మహమ్మద్ చింతపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## సిఎం,మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు తగవు

### ...నాగం సుధాకర్‌రెడ్డి

*నూతనకల్,24అక్టోబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ముందంజలో ఉంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ?మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు సరికావని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల



కేంద్రంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి ,మంత్రిలపై మాజి ఎమ్మెల్యే చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన మాట్లాడుతున్న భాష తీరు సరి చేసుకోవాలని లేకపోతే ప్రజలు నల్లగొండ జిల్లాలో తిరగనివ్వరని హెచ్చరించారు. ప్రజాస్వామికబద్దంగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ,నియోజకవర్గంలో భారీ ఓటమి చెందిన గాదరి కిషోర్ ఏంమాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారని, ఆయన భాష మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ , తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు భూరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గుగులోతు కృష్ణా నాయక్, మూడ్ శంకర్‌నాయక్, బాణాల సుదర్శన్‌రెడ్డి, బండపల్లి సాగర్, సజ్జన్ నాయక్, లింగాల రామచంద్రయ్య, పసుల వెంకన్న యాదవ్, చిర్ర శ్రీనాథ్, పాల్వాయి పరుశురాములు, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ సాయి, బంటు గణేష్, ఇటికాల వెంకన్న, గోరంట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారానికి ఎంపికైన సందీప్‌కుమార్

*మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, లక్ష మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు అవిరెండ్ల సందీప్‌కుమార్‌సర్ధార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ మివర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోఅన్నదాన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కోసం చెత్తను శుభ్రం చేయడం, కాలుష్య నివారణ కోసం తన మిత్రులతో కలిసిలక్ష విత్తనాలను సేకరించి వివిధ ప్రాంతాల్లో నాటడం లాంటి కార్యక్రమాలను చేపడుతున్నాడు. సమాజం పట్ల అతని బాధ్యతకు, అంకితభావంతో చేస్తున్న పనికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపికైనట్లు సూర్యాపేటకు చెందిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమివ్యవస్థాపక అధ్యక్షుడు ధైద వెంకన్న అవార్డుకు ఎంపికైనట్లు చరవాణిలో సమాచార అందించాడని సందీప్‌కుమార్ తెలిపారు. కొద్ది రోజుల్లో హైద్రాబాద్‌లోనిచిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, బిసి సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు చేతులు మీదుగా అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. మిత్రుల సహకారంతో తాను సామాజిక



పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నానని, ఈ అవార్డు వారికి అంకితం ఇస్తున్నాన్నారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు ధైద వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని, పర్యావరణ పరిరక్షణకు , సామాజిక సేవకు మరింతగా కృషి చేస్తానన్నారు.

## ఫోటో గ్రాఫర్ నాగయ్య కుటుంబానికి ఎమ్మెల్యే రూ.లక్షల అర్థిక సహాయం

*మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన ప్రెస్ పోటో గ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య కుటుంబానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)లక్ష రూపాయల అర్థికసహాయాన్ని అందజేశారు. గురువారం నాగయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వృతిపరంగా ఫోటో గ్రాఫర్‌గా సేవలు అందిస్తున్న నాగయ్య సేవలు మరువలేనివని అన్నారు. నాగయ్యకుటుంబ సభ్యులకు తనవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్‌బిఅర్ పౌండేషన్ చైర్మన్ నల్లమోతుసిద్ధార్థ రూ. 25వేల, జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ. 10వేలు, ఫ్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటోగ్రఫీఅసోసియేషన్ తరుపున నివాళులర్పించి అర్థిక సహాయం అందజేశారు.



# ఓంకార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి: ఎంసిపిఐయు

మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, ఎంసిపిఐయు వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ ఆశయ సాధన కొరకు అందరూ కృషి చేయాలనిఎంసిపిఐయురాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అన్నారు. గురువారం పట్టణంలో ఓంకార్ 16వర్ధంతి పార్టీ జిల్లా కార్యదర్శి వస్కులసైదమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, శ్రమజీవుల రాజ్యం స్థాపనే లక్ష్యంగా ఎర్రజెండా చేతబట్టి ఎన్నో ఆటుపోట్లను, నిర్బంధాలను ఎదుర్కొంటూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ధైర్యంతో అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు ఓంకార్ అన్నారు. నవంబర్ 7న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించనున్న ఎంసిపిఐయు, ఆర్ఎంపిఐ జాతీయ కమిటీల అధ్వర్యంలో నిర్వహించనున్న సెమినార్‌ను విజయవంతం




చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ధీరావత్ మోహన్‌నాయక్, జిల్లా నాయకులు జ్యోతి, భరత్, కిరణ్, చంద్రకళ, ఆశీర్వాదం, వీరయ్య, ఉప్పలమ్మ, మల్లేష్, రవి, హరీష్, ప్రశాంత్, మురళి, సైదమ్మ, కరుణ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గురుకుల జిల్లా స్థాయి క్రీడలు

మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త





మహాత్మాజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల అధ్వర్యంలో దామరచర్ల గురుకుల పాఠశాల/కళాశాల అధ్వర్యంలో నిర్వహిస్తున్నగురుకుల పాఠశాలల జిల్లా స్థాయి క్రీడలు గురువారం రెండవ రోజు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు పలు జిల్లాలోని వివిధ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ భాగాల్లో పాల్గొని తమ సత్తా చాటారని తెలిపారు. అండర్-17 వంద మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెంలో దేవరకొండ గురుకుల పాఠశాలకు చెందిన ఎస్ ఉమ ప్రథమస్థానంలో నిలిచారన్నారు. అదే విధంగా అండర్-17,400 మీటర్ల పరుగు పందెంలో నల్లగొండ గురుకుల పాఠశాలకు చెందిన ఎం.ఇందు ప్రథమస్థానిని, 1500 మీటర్ల పరుగు పందెంలో భువగిరి గురుకుల పాఠశాలకు చెందిన వి.నవ్య నిర్మిత సమయంలో నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకున్నారన్నారు. అండర్-17 కబడ్డీ విభాగంలో దామరచర్ల -తుమ్మడం జట్లు తలపడగా దామరచర్ల జట్టు విజేతగా నిలిచిందన్నారు. ఖోఖో ఫైనల్ క్రీడల్లోనల్లగొండ-వలిగొండ జట్లు తలపడగా నల్లగొండ జట్టు 25 పాయింట్లతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందన్నారు. అండర్-17 వాలీబాల్ విభాగంలోతుదిపోరులో ముద్దిరాల- చందుపట్ల జట్లు తలపడగా ముద్దిరాల జట్టు తలపడగా ముద్దిరాల జట్టు 15 పాయింట్లతో విజేతగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సరిత, పిడి ఇందిరారెడ్డి, టిడబ్ల్యు అనూష, నాగలక్ష్మి, సరిత, పిఇటి శాంతి, అధ్యాపక బృందంతదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలందరూ ఏకం కావాలి

మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు అందరూ ఏకం కావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి కో-చైర్మన్ తాళ్లపల్లి రవి, మాలమహానాడుజాతీయ నాయకులు ముండ్లగిరి కాంతయ్యలు అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితినియోజకవర్గస్థాయి సమావేశం సంఘం జిల్లా చైర్మన్ లకుమల్ల మదుబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలమధ్య చిచ్చుపెట్టేందుకు దేశంలోని పాలకపక్షం సుప్రీంకోర్టును పావుగా వాడుకొని ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్న తీరుపును వ్యతిరేకిస్తూ మాలలందరూ సంఘటితంగానవంబర్ 24న హైద్రాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలన్నారు. బహుజన ఉద్యమకారుడు, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపైకేంద్రం ఇచ్చిన తప్పుడు సమాచారం మేరకు దేశ సర్వణత న్యాయస్థానం తీర్పు వెలువరించిందని, దానిని ప్రతిఘటిస్తూ మాలలందరూ ఏకం కావాలన్నారు. మాల మహానాడు సీనియర్ నాయకుల, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల మధ్య చిచ్చు పెట్టెందుకేవర్గీకరణవాదం తెరపైకి వచ్చిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ పోరాట సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న సభకు మాలలందరూ భారీగా తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



కోడిరెక్క శౌరి, రాష్ట్ర కో-చైర్మన్ గాజుల పున్నమ్మ, నాయకులు కామెర్ల జానయ్య, చింతపల్లి లింగమయ్య, అనిల్, నగేష్, దినేష్, నాగటి జోసెఫ్, అద్దంకి రవీందర్, యాదగిరి, శోభ, అర్జున్, జార్జి రవి తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ నూతన కమిటీ ఏర్పాటు...ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి నూతన కమిటిని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా నామ అశోక్, కో-కన్వీనర్‌ండల కన్వీనర్‌గా బైరం దయానంద్, కో-కన్వీనర్లుగా బైరన్ గురువయ్య,పళ్ల సుదర్శన్, వేములపల్లి మండల కన్వీనర్‌గా కోడిరెక్క ప్రవీణ్, కో-కన్వీనర్‌గా మేక జయరాజు, మాడ్గులపల్లి మండల కన్వీనర్లుగా జక్కా నాగయ్య, చింతపల్లి కరుణాకర్,అడవిదేవులపల్లి మండల కన్వీనర్‌గా రేగులగడ్డ అంజనేయులు, కో-కన్వీనర్‌లుగా మండల సైదులు, మట్టయ్యలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రాజాపేటలో గ్రామ పంచాయతీ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం

రాజాపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఈ వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, డిఈ పద్మావతి, ఎంపిడివో నాగవేణి, ఏఈఈ వెంకటరమణ తదితరులు పాల్గొని మాట్లాడారు.



మిర్యాలగూడ వార్త

## గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ

మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు పశుసంవర్ధకశాఖ తరుపున ఉచిత టీకాలు పంపిణీ చేస్తున్నట్లు మండల పశువైద్యాధికారిమిర్యాల సందీప్ తెలిపారు. గురువారం దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో 156మంది రైతులకు చెందిన మొత్తం 605పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్యాక్రమంలో డాక్టర్ స్వప్న, జేవిఓ జానిపాషా, ఎస్ఎల్ఏ సైదులు, పీటర్ విఏలు కృష్ణ, ఉపేందర్, గోపాలమిత్రులు జానునాయక్,దైద శ్రీనివాస్, బిక్షానాయక్, బాలాజీనాయక్, రాంబాబు, సైదులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలి

మద్దిరాల, అకోబర్ 24 ప్రభాతవార్త:

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అనుచిత వ్యాఖలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తన మాటలను వెనక్కి తీసుకోవాలని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ మర్తా క్రిష్ణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అ క్రమ ఇసుక దందాతో వేల కోట్లు సంపాదించిన కిషోర్ కుమార్ తన స్థాయిని మరచి మాట్లాడుతున్నాడని, ఆహాంకారంతో విర్రవీగిన కిషోర్ కుమార్‌కు ప్రజలు సరైన బుద్ది చెప్పిన ఇంకా మార్పు రాలేదని అన్నారు. కిషోర్ కుమార్ మా నాయకుడు వెంకట్ రెడ్డికి క్షమాపణ చెప్పకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలో తిరగనియ్యరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నలమాస ఉపేందర్, సుల్తాన్, నరేష్, మల్లారపు కాశయ్య, కసనబోయిన లింగమూర్తి, శేఖర్, అనిల్ పాల్గొన్నారు

## ముంబై కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

రాజాపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త



: రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన ముంబై కురుమ సంఘం సభ్యులు మాపు సిద్దులు తల్లి నరసమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం ముంబై కుర్మ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మాపు సిద్దులుకు మానసిక ధైర్యాన్ని అందజేసి సంఘం ఆధ్వర్యంలో 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పాల్గొన్న గ్రామ పెద్దలు, కులస్థులు ముంబై కురుమ సంఘాన్ని అభినందించారు. ముంబై కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు, ఆర్థిక సాయం చేస్తూ ముంబైలో ప్రత్యేక గుర్తింపు సంఘంలో సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. కురుమ సంఘం సభ్యులకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండి సేవలు చేయనున్నట్లు గవ్వల శ్రీనివాస్ తెలిపారు.

# వంతెనపై ప్రయాణించాలంటే దడ

మోతె,24అక్టోబర్,(ప్రభాతవార్త):

మోతె మండల పరిధిలోని సిరికొండ వయా మేకలపాటి తండా -బుర్కచర్ల గ్రామాల మధ్య 2021లో పిఎంజిఎస్‌పై తారురోడ్డు మంజూరు అయ్యింది.రూ.3.25 కోట్ల అంచనా వ్యయంతో ఈ గ్రామాల మధ్య 602 కిలోమీటర్ల పొడవునా తారు రోడ్డు నిర్మాణానికి నిధులు వచ్చాయి.ఈ రోడ్డుపైన సిరికొండ -మేకలపాటి తండా గ్రామాల మధ్య తాళ్లవాగుపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి రూ.1.90 కోట్లు మంజూరు అయ్యాయి.తారు రోడ్డు పనులు పూర్తయినా తాళ్లవాగుపై నిర్మించిన సుమారు 45 మీటర్ల పొడవైన వంతెన పనులు మాత్రం ఇంకా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. వంతెనపై ఇరువైపులా రెయిలింగ్ జాడలేదు.వంతెన ఎక్కే చోట అప్రోచ్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉంది.ఎక్కేందుకు సిమెంటు అనరుపోచ్ రోడునడ నిర్మించినా ఆ ప్రదేశంలో రాళ్లతో వాల్ నిర్మించక ,షోల్డర్స్ పటిష్టం చేయక వంతెనకు రెండు వైపులా



మట్టి జారిపోయింది.దీంతో రాత్రి వేళ కనిపించక వంతెనపైకి ఎక్కే సమయంలో వాహనాలు గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనకు ఇరువైపులా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పిఆర్ ఏఈ రంగారావును చరవాణిలో వివరణ కోరగా స్పందించకపోవడం గమనార్హం.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిరాల, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్నయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఐకేపీ ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొడ్డ రకం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బిగ్రేడ్ ధాన్యానికి రూ.2300, సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ రమేష్, సంఘ బంధం అధ్యక్షురాలు యాటకారి ఉప్పలమ్మ, వివోఏ పాల్వాయి రాములు, సభ్యులు కళమ్మ, కొమ్ము మమత,



స్వరూప, నాగమణి, శోభ, రైతులు, మాజీ సర్పంచ్ పచ్చిపాల సుమతి, కొమ్ము అంజయ్య, జోగిరెడ్డి, అజయ్ రెడ్డి, విజయ్ రెడ్డి, సతీష్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రైతులు తదితరులు ఉన్నారు.

# పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలి

## గవర్నర్‌కు విన్నవించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

ప్రభాతవార్త , సూర్యాపేట :

పత్తిరైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇట్టి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని గవర్నర్ ఆయన కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వరదల్లో పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని ఎక్కడా కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ వారినష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తికి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైనదని అనేక సందర్భాల్లో (సిపిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణరైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 475 రూపాయలు బోనస్ ను కూడా ఇప్పించాలన్నారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని రావలసిన దిగుబడికూడా అందలేదని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి 10 నుంచి 12 క్వింటారు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు కింటాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగానికి నష్టపరిహారాన్ని కట్టించాలని దానిపైన ఇప్పటివరకు రాష్ట్ర



ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు సిపిఐకి సంబంధించిన కేంద్రాలను ఎక్కడ కూడా ప్రారంభించలేదని అక్కడక్కడ ఒకటి రెండు కేంద్రాలు తెరిచినప్పటికీ వచ్చిన పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని అ వంకతో పత్తిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో రైతులు తమ పత్తిని దళారులకు కింటిను 5 వేలకు అమ్ముకొని దోపిడీకి గురవుతున్నారన్నారు. రైతులకు ఈ సారి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మరోవైపు వడ్ల కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు విధి విధానాలు కూడా సరిగా నిర్వర్తించలేదని తెలిపారు. ఇట్టి విషయాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గవర్నర్ మెమోరండం అందజేసినట్లు జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.

# కుతాటి ముత్తమ్మ దశదిన కర్మకు హాజరైన తుమ్మల

పెద్దపూర, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో బట్టుగూడెం గ్రామానికి చెందిన కుతాటి ముత్తమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈయన వెంట కోట అంజి, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.







# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మోతె,24అక్టోబర్,(ప్రభాతవార్త):



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ,ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని అప్పన్నగూడెం, బీక్యతండా ,బల్లుతండా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలను తక్షణమే తగ్గించాలి

**కొలిశెట్టి యాదగిరిరావు**

నూతనకల్,24అక్టోబర్,(ప్రభాతవార్త):

దేశవ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ఘోరంగా విఫలం అయ్యిందని విమర్శించారు.ప్రజలపై భారం పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు.బ్లాక్ మార్కెట్‌లో నిలువ ఉంచిన నిత్యావసర వస్తువులను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,చెరుకు ఏకలక్ష్మి,మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,మండల కమిటీ సభ్యులు బొజ్జా శ్రీను,అల్లిపురం సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తోట్ల లింగయ్య, పులసరి వెంకటముత్యం,రవి, శ్రీను, యాదగిరి,తదితరులు ఉన్నారు.

# రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

పెద్దవూర, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డా.నాగార్జున్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాయనవానికుంటతండాలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం వల్ల గాలికుంటు వ్యాధి బారిన పడకుండా పశువులను కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏలు మోయిన్, పూర్ణచందర్, ఓఎస్ వెంకటయ్య, రైతులు ఐపికింగ్ , గురు, మణి, హేమ్ల తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ ఫోన్‌ను అవసరం మేరకు వినియోగించాలి

## -సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.సురేష్ కుమార్



భువనగిరి రూరల్,ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ వాగ్దేటి జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ఈనెల 27 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా మొబైల్ వాడకం అనే టాపిక్ పైన వ్యాసరచన పోటీలలో ఇంటర్ విద్యార్థులు మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని, అలా వాడకూడదని, వాటి వల్ల వచ్చే లాభాలను, నష్టాలను వివరంగా తెలియజేశారు. పట్టణ ఎస్ఐ బి.కుమారస్వామి మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు విద్యార్థులు అప్రమత్తంగా ఉండి వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, లుంబిని గ్రూప్ విద్యాసంస్థల అడ్వైజర్ బాలేశ్వర్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయపాలన పాటించి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు సహకరించాలని, మొబైల్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదు అని నేను స్మార్ట్ ఫోన్ వినియోగించనని ఈ సందర్భంగా తెలియజేశారు. మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని ఏ విషయంనైనా సరళంగా ముగించాలని, సుధీర్గంగా మాట్లాడితే ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి కార్పొరేటర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి, అధ్యాపకులు యాకూబ్, రామకృష్ణ, వీరయ్య, శ్రీకాంత్, మల్లేష్, మోయిన్, శ్యాం కుమార్, నాగ మల్లేష్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైస్ చైర్మన్ ఎన్నికను రద్దు చేయకపోతే ఉద్యమిస్తాం: బీఆర్ఎస్



ఆలేరు ప్రభాతవార్త: ప్రభుత్వ మార్గదర్శలకు విరుద్ధంగా నియమాకమైన ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నికను వెంటనే రద్దు చేయాలని, లేనియెడల ఉద్యమిస్తాని బీఆర్ఎస్ ఆలేరు మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కందుల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని రహదారి భవనంలో వారు విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోతుక్కూర్ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న వ్యక్తిని ఆలేరు మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న వ్యక్తిని ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నిక చేయడం ఏమిటని ప్రశ్నించారు. వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, మోటకొండూర్ మండలాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మోటకొండూరును ప్రత్యేక మార్కెట్ కమిటీ ఏర్పాటు కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన ప్రిలిమినరీ జీవో 43ను వెంటనే అమలుపరచి మోటకొండూరును ప్రత్యేక మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. జీవో జారీ చేసి సంవత్సరం గడుస్తున్నప్పటికీ అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. వారం రోజుల్లో వైస్ చైర్మన్ ఎన్నిక రద్దు, మోటకొండూర్ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయని యెడల రైతులను సంఘటన చేసి దశలవారీగా ఉద్యమాలను నిర్వహించి ఆలేరు మార్కెట్ కమిటీని ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్ పదవిని రక్షించుకునేందుకు బుధవారం ఆలేరు మార్కెట్ కమిటీ పరిధిలోని భూమిని మోటకొండూర్ తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇదే వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరె రాములు, కోరు నొప్పుల కిష్టయ్య, కోటగిరి పాండరి, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, ఇలగల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దర్గా హజ్రత్ గఫ్ఫార్ ఖాద్రి రూహి బియాబాని గంధం ఊరేగింపు



భువనగిరి ప్రభాతవార్త: భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల దర్గా, హజరత్ గఫ్ఫార్ ఖాద్రీ ఉర్ఫ్ బియబాని 45వ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైనవి. సాయంత్రం 6 గంటలకు ఖాజి మోహల్ల దర్గా సజ్జద నషీన్ ఆంజద్ బియాబానీ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్ధలతో గంధం ఊరేగింపు డప్పు వాయిద్యాలతో రఫాయి, ఫకీర్ విన్యాసాలతో నాతే షరీఫ్ పఠిస్తు, ప్రారంభమై సమదర్, చౌరస్తా జలీల్ పుర మీదుగా, హైదరాబాద్ చౌరస్తా నుంచి ఈద్గాలోని దర్గా వరకు కొనసాగింది. అనంతరం దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధన చేశారు. రాత్రి 8 గంటలకు, సజ్జాద నషిన్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం ఖవ్వాలి, ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.అబ్దుల్ సమీర్, ఎండి అఫ్జల్ బియాబాని, ఎండీ.ఇఫ్తేఖార్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్, జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శానూర్, నాయకులు జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# బాల్యమిత్రుని కుటుంబానికి బాసటగా ఆర్థిక సహాయం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ 1999-2000 టెన్త్ బ్యాచ్ తాటికాయల సురేందర్ చనిపోయిన వారి కుటుంబానికి ఆ బ్యాచ్ మిత్రులు అందరూ కలిసి రూ.51,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఇకముందు కూడా మన బ్యాచ్ కుటుంబ సభ్యులు ఎవరైనా ఆపదలో ఉందంటే ఆర్థికంగా మాకు తోచిన సహాయం చేస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు. చిన్ననాటి స్నేహితుని కోల్పోయమని వారి కుటుంబాన్ని దుఃఖ సముద్రం మిగిల్చిన తాటికల సురేందర్‌కు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి కుటుంబానికి అండదండ ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1999-2000 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు సుధాగాని సాగర్, పగడాల శ్రీనివాస్, ఈక్కిరి శ్రీనివాస్, జూకంటి సిద్ధులు, దూడల ప్రవీణ్, కావిటికారి సిద్ధులు, గ్యార కుమార్, వెలగల భాస్కర్, ఎలగల శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురంలో పశువైద్య శిబిరం



గుండాల ప్రభాతవార్త: మండలంలోని గంగాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ.. పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో సుమారుగా 250 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ ఎండి.అలీం, విఏ ప్రవీణ్, గోపాలమిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ, సోమశేఖర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రికుల కోసం ప్రత్యేక రైళ్లు

## -యాత్రకు సంబంధించి బ్రోచెర్ను విడుదల చేసిన దక్షిణ మధ్య రైల్వే

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: శబరిమలకు వెళ్లే భక్తులకు ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) కొత్తగా భారత్ గౌరవ్ టూరిస్టు రైలును అందుబాటులోకి తీసుకొచ్చిందని, యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పవన్ కుమార్ సెంగార్ కోరారు. గురువారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పవన్ కుమార్ సెంగార్ మాట్లాడుతూ.. పుణ్యక్షేత్రాలు, అధ్యాత్మిక ప్రాంతాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ టూరిస్టు ట్రైన్‌కు యాత్రికుల నుంచి అనూహ్య స్పందన లభిస్తుండటంతో తాజాగా సికింద్రాబాద్ నుండి శబరిమల యాత్రకు కూడా ప్రత్యేక టెన్త్‌లను ఏర్పాటు చేసింది. నవంబర్ 16 నుంచి 20వ తేదీ వరకు కొనసాగుతున్న ఈ యాత్రకు సంబంధించి బ్రోచర్‌ను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఆవిష్కరించారు. శబరిమలలోని అయ్యప్ప స్వామి ఆలయం, ఎర్నాకుళం, చొటానిక్కర్ అమ్మవారి ఆలయాల గుండా సాగే ఈ యాత్ర మొత్తం నాలుగు రాత్రులు, ఐదు పగళ్లు కొనసాగుతుందని, టూటైర్ ఏసీ, త్రీటైర్ ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్ ధరలు రూ.11,475 నుంచి ప్రారంభమవుతాయి. తెలుగు రాష్ట్రల మీదుగా ప్రయాణించనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల కుప్యాకేజీకి సంబంధించిన మరిన్ని వివరాలు, బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ టూరిజం వెబ్‌సైట్‌ను సందర్శించాలి. యాదాద్రి భువనగిరి జిల్లాతోపాటు వివిధ పరిసరాల ప్రాంతాల్లో ప్రజలు యాత్రల సదాకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మీకేమైనా సందేహాలు ఉంటే ఈ 9281030711,9281030750 ఫోన్ నెంబర్లను కాలు చేయవలసిందిగా నరేశ్ బాబు ఓర్సు తెలిపారు. సులభంగా టికెట్స్ బుక్ చేసుకోవాలంటే ఈ నంబర్స్‌కి సంప్రదించాలని, టూరిజం ఐఆర్‌సీటీసీ/ఎస్‌సీజెడ్ శ్రీకాంత్ తెలిపారు.



# మహిళ హక్కుల అమలుకై చైతన్యంతో ముందుకు సాగాలి

**- జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త*

రాష్ట్రంలో మహిళలు రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులు అమలుకు చైతన్యంతో పోరాడుతూ ముందుకు సాగాలని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో మహిళ సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలపై అనేక రకాల దాడులు, అకృత్యాలు జరుగుతున్నా వాటిని నిరోధించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా మహిళలకు వరించిన హక్కులు, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళ చైతన్యంతోనే హక్కుల సాధన సాధ్యమన్నారు. ఈకార్య క్రమంలో



మహిళ సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎల్లావుల ఉమ, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సావిత్రమ్మ, కారింగుల రమాదేవి, దొంతగాని లక్ష్మి, గుండు తిరుపతమ్మ, బత్తిని ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## జిల్లా పంచాయితీ సెక్రటరీ ఫోరం అధ్యక్షుడు ఇంద్రబాబుకు సన్మానం

**- ఘనంగా సన్మానించిన డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త*



తెలంగాణ పంచాయతీ సెక్రటరీ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన పట్టణానికి చెందిన పిడమర్తి ఇంద్రబాబును గురువారం టౌన్‌హాల్‌లో డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు, మిత్రబృందం పూలదండలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు మాట్లాడుతూ అందరినీ కలుపుకుపోయే మంచి మనసున్న పిడమర్తి ఇంద్రబాబు సోదరుడు పంచాయితీ సెక్రటరీల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇంద్రబాబు ఇలాంటి పదవులు భవిష్యత్‌లో మరిన్ని పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు అరుణ్, నర్సింహారావు, వినోద్, కామళ్ల రాజు, ప్రమోద్, తాళ్ల ప్రసాద్, హరీష్, కిషోర్, ఇసాక్, నాగేందర్, శ్రీధర్, శ్రీనివాస్, విజయ్, సారధి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలు కండి

**- పోలీస్ జాతా ప్రచారం**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త*



ఆపదలో ఉన్న అవసరం ఉన్నా వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పోలీస్ కళారూపాల ద్వారా ప్రజలను గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఈనెల 26న నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ప్రమాదాలు జరిగినపుడు లేదా ఏదైనా శస్త్ర చికిత్స జరిగినపుడు అలాంటి వారికి రక్తం అందించి వారి జీవితాలను కాపాడవచ్చని అన్నారు. పోలీస్ జాతా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య కళాబృందం, రాము లు నాయక్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిరికొండ శ్రీను

*నేరేడుచర్ల అక్టోబర్ 24 ప్రభాతవార్త*



సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ముకుందాపురం గ్రామానికి చెందిన సిరికొండ శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేరేడుచర్ల మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ మండల మహాసభలో రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శిగా, డివైఎఫ్ఐ డివిజన్ నాయకునిగా, గ్రామ ఉప సర్పంచ్‌గా, నీటి సంఘం ఉపాధ్యక్షునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా కొనసాగు తూ నేరేడుచర్ల మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులను, ప్రతినిధులను, ప్రజలను కలుపుకొని మండలంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

# చాప కింద నీరులా వ్యాప్తి చెందుతున్న డయేరియా

**- డయేరియాను అదుపు తేవడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టం**

**- నామమాత్రంగానే డయేరియా బాధితులకు చికిత్స**

*చింతలపాలెం అక్టోబర్ 24 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో డయేరియా రోజు రోజుకు చాప కింద నీరులాగా వ్యాప్తి చెందుతుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. మండల కేంద్రంలో 18 డయేరియా కేసులు రాగా 5 గురి పరిస్థితి కొంచెం విషమంగా ఉండటంతో చికిత్స నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. గత రెండు రోజుల క్రితం మండల కేంద్రంలో మంత్రి ఉత్తమ్ దృష్టికి డయేరియా ప్రబలుతుందనే సమాచారం తీసుకు రావడంతో జిల్లా కేంద్రంలో అధికారులు ఆ ఒక్కరోజు హడావుడి చేశా రని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. డయేరియా ఎందుకు అదుపు కావడం లేదు అనే విషయమై వైద్యులను అడగ్గా ఇక్కడ చికిత్సకు సరిపడా మందులు లేవని, ఉన్న వాటితో చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉంటే హుజూర్‌నగర్, సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు వైద్య సిబ్బంది చెపుతున్నారు. ఈ క్రమంలో గురువారం ఒక వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉండటంతో 108 వాహనంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి పంపించినట్లు సూపర్‌వైజర్ రాజకుమార్ తెలిపారు. అదేవిధంగా గత 15 నుండి 20 రోజులుగా గ్రామంలో నీటి శాంపిల్స్ టెస్టులు నిర్వహించడానికి నీటిని సేకరించినప్పటికీ ఇప్పటి వరకు ఉన్న లోపాలను తెలపలేదని ప్రజలు వాపోతున్నారు. ఏదీ ఏమైనా డయేరియాను అరికట్టడంలో వైద్య సిబ్బంది పూర్తిగా విఫలం చెందారని, డయేరియా ప్రారంభ దశలో పటిష్ట చర్యలు



చేపట్టినట్లయితే ఇంత విషమంగా డయేరియా వ్యాప్తి చెందకుండా అరికట్టి ఉండవచ్చని అన్నారు. ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యమని అందరు కలిసి బాధ్యతగా చర్యలు తీసుకుంటే డయేరియా అదుపులోకి తీసుకుంటామని అవగాహన కల్పిస్తున్నా రు. చల్లని పదార్థాలు తినకూడదని, కాచిన నీరు, వేడి పదార్థాలు తినాలని, ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు అక్టోబర్ 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవము, హారతులు, శ్రీదత్తాత్రేయ స్వామివారికి సహస్ర నామ అర్చనలు, పారా యణములు, దైవ నామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు అభయ హస్తం సిఎం సహాయ నిధి

*నేరేడుచర్ల అక్టోబర్ 24 ప్రభాతవార్త*

ఆపదలో నిరుపేదలకు సిఎం సహాయ నిధి అభయ హస్తమని నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ శాసన సభ్యులు, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురంకు చెందిన నాగమల్ల శ్రీనుకు గురువారం రూ.60 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకొని అప్పులపాటు కావద్దని, మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే పేద కుటుంబాలకు ఆర్థిక సహాయంఅందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ముస్తాఫా, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు, 7వ వార్డు ఇంఛార్జ్ కొదమగుండ్ల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి హరిబాబు, బొల్లేదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మోత్కూర్ ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి బీజేపీ పార్టీ సభ్యత్వాలను చేయించాలని సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు పదాధికారి మర్రి మోహన్ రెడ్డి కోరారు. గురువారం మోత్కూర్‌లో నియో స్పోర్ట్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో బూతు అధ్యక్షులు, జిల్లా కమిటీ నాయకులతో మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థల్లో గెలుపొందాలంటే ప్రతి బూత్‌కు తప్పనిసరిగా 300 సభ్యతలు తక్కువ కాకుండా చేయించాలని, భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావాలంటే స్థానిక సంస్థల్లో గెలిస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తెలిపారు. సమావేశానికి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ కాపే రవి, కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి



మల్లెపాక సాయిబాబా, అడ్డగూడూరు మండల అధ్యక్షులు సైదులు, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నేత ఘనగాని అనిల్‌కు మాతృవియోగం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనగాని అనిల్ తల్లి సరస్వతమ్మ బుధవారం అనారోగ్య కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పైల సోమిరెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్పోతుల వెంకన్న, ఎండి.సమీర్, వెంట నాగేష్, మెంట సురేష్, రైతులు పాల్గొన్నారు.

## సరస్వతమ్మకు కాంగ్రెస్ నాయకులు నివాళులు

మోత్కూర్ ప్రభాతవార్త:
మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు గనగాని అనిల్ తల్లి గనగాని సరస్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ నిమ్స్ హాస్పిటల్:లో చికిత్స పొందుతూ బుధవారం కన్ను మూశారు. గురువారం మోత్కూరులో కాంగ్రెస్ పార్టీ పక్షాన సరస్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గనగాని అనిల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,



పురుగుల వెంకన్న, బద్ధం నాగార్జున రెడ్డి, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బుంగపట్ల యాకయ్య, కోమటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

రాజాపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త :
రాజాపేట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ కూడలి వద్ద డాక్టర్ బోగ జ్ఞానేందర్ ఆసుపత్రిలో హైదరాబాద్ ఐఎంసి వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు వినియోగించుకున్నారు. అవసరమైన వారికి సలహాలు ఇచ్చి, మందులు అందజేశారు.

# పాల సేకరణ ధర తగ్గింపు వెనక్కి తీసుకోవాలని చైర్మన్‌కు వినతి

రాజాపేట, అక్టోబర్ 24 ప్రభాతలవార్త :
మదర్ డైరీకి పాలు అందిస్తున్న పాడి రైతులకు నష్టం కలిగేలా పాల సేకరణ ధర తగ్గించడం న్యాయం కాదని వెంటనే వెనక్కి తీసుకొని పాడి రైతులకు సహకరించాలని కోరుతూ రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మదుసూదన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా పాల్గొన్న చైర్మన్‌లు అందరూ మాట్లాడుతూ పాల ధరను తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. పాల బిల్లులను ప్రతి 15 రోజులకు ఒకసారి వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సానుకూలం గా స్పందించి తగ్గించిన పాల ధర విషయంలో నిర్ణయం చెబుతామని హామీ ఇచ్చారని చెప్పారు. పాల బిల్లులు కూడా త్వరగా వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌లు సందిల భాస్కర్‌గౌడ్, పెద్దిరెడ్డి



భాస్కర్‌రెడ్డి, ఒగ్గు భిక్షపతి, సతీష్‌రెడ్డి, రంగయ్య, వెంకటేషన, రామిడి బాబు రెడ్డి, బీదరబోయిన రవి, నాగరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

## వరి ధాన్యం దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దు


### -ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్

మోటకొండూర్ ప్రభాతవార్త:
రైతులు పండించిన వరి ధాన్యం దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిపట్ల మదార్ గౌడ్ అన్నారు. ఆయన మోటకొండూర్ మండల కేంద్రంలో త్వరలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధర ఎ గ్రేడ్ 2320, బి గ్రేడ్ 2300ను సన్న రకం వడ్డకు 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, రైతులందరూ వినియోగించుకోవాలని, వడ్లను పట్టే మిషన్‌లను ఇప్పిస్తానని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగయ్య, మాజీ ఎంపీటీసీ బాల్ద రామకృష్ణ, మాజీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షుడు బాల్ద సిద్ధులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంతంగి ఉదయ్, చందేపల్లి కాంగ్రెస్ నాయకులు కందారపు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని విమర్శించే హక్కు కిషోర్‌కు లేదు

నాగారం 24 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక దందా చేసి డబ్బులు సంపాదించిన అంత మాత్రాన గొప్పోడివి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, నాయకులు నరసింహారెడ్డి, పసుపులేటి వెంకట్‌రెడ్డి, బయ్యం వెంకన్న, యరాల ఇంద్రేనారెడ్డి, కసిరెడ్డి రామ్‌రెడ్డి, లింగారెడ్డి, ఆలకుంట్ల భాలకృష్ణ, నరేష్,



మోహన్‌రెడ్డి, మధర్ రాంమూర్తి, మామిడి నాగయ్య, యాకుబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం -అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో

మోటకొండూర్ ప్రభాతవార్త:
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అప్ప ప్రభాకర్ కుటుంబాన్ని మోటకొండూర్ అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాథ రాజు ఆధ్వర్యంలో పరామర్శించి వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం, 50కేజీల బియ్యాన్ని సేవ సమితి సభ్యులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను తొలగించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:
ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను తొలగించాలని బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెవెన్యూ మోత్కూర్ మార్కెట్ పరిధిలోకి వస్తుందని, చట్టానికి విరుద్ధంగా వైస్ చైర్మన్ ఎన్నిక జరిగిందని అన్నారు. వారం రోజుల్లో వైస్ చైర్మన్‌ను తొలగించి ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట పరిధిలోని వారికి వైస్ చైర్మన్ ఇవ్వాలని అన్నారు. లేదంటే ఆలేరు మార్కెట్ కమిటీ ఆఫీస్ ఎదుట భారీ సంఖ్యలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, ఎడపల్లి మల్లేష్, కనకరాజు, జేరిపోతుల బాబు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి కోమటిరెడ్డిల గురించి మాట్లాడే నైతిక హక్కు గాదరి కిషోర్‌కు లేదు

చిట్యాల రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :




తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రోడ్లు మరియు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల గురించి మాట్లాడే నైతిక హక్కు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు లేదని, వారిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం గురువారం వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించారు. విద్యార్థి నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అలాంటి మాటలు మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు కూడా ఒక హుందాతనంతో ఉండాలని, వ్యక్తిగత, అసభ్య పదజాలం ఉండకూడదని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమికొడితే కేసీఆర్, కేటీఆర్ మెప్పుకోసం ఇలాంటి స్థాయికి మించిన దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఇకనైనా సంస్కారహీనంగా మాట్లాడడం మానుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు తక్షణమే గాదరి కిషోర్ క్షమాపణలు చెప్పాలని, వెంటనే ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సిపిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

చిట్యాల రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని రెండు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, మండల రూరల్ కార్యదర్శి ఆరూరి శ్రీను కోరారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం నిర్వహించిన సీపీఎం పార్టీ గ్రామశాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవటం, వర్షాలు కురుస్తుండడంతో పత్తి తడిస్తే తేమ పేరిట నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతూ ప్రయివేటు వ్యక్తులకు పత్తిని విక్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే అందివ్వాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు నెల్లికంటి నర్సింహ్మ, గ్రామ కార్యదర్శి, పంది నరేష్, నాతి వెంకటరామయ్య, ఆరూరి దుర్గయ్య, సుర్కంటి మోహనరెడ్డి, దేశబోయిన నర్సింహ్మ, ఆడెపు రమేష్, ఆరూరి శంభయ్య, ఏరుకొండ బసవయ్య, ఆరూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశాల జాతీయ సహస శిబిరంలో బీబీనగర్ సైనిక కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

బీబీనగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త



తెలంగాణ సంక్షేమ సైనిక మహిళా కళాశాల బీబీనగర్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.శ్రవంతి, వాలంటీర్ ప్రతిభ ధర్మశాలలో జరుగుతున్న జాతీయ సహస శిబిరం-2024లో పాల్గొంటున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు అటల్ బిహారీ వాజ్‌పాయి పర్వతారోహణ శిక్షణ సంస్థలో జరుగుతుంది. మొదటి రోజున నమోదు, అవరణ కార్యక్రమంలో భాగంగా సాహస కార్యక్రమాల నియమాలను వాలంటీర్‌కు వివరించారు. రెండోవ రోజున రోప్ క్నాట్, రోప్ బైండింగ్‌లో శిక్షణ ఇచ్చారు. మూడో రోజు విద్యార్థులతో రాక్ క్లైమ్బింగ్ చేశారు. కళాశాలకి చెందిన వాలంటీర్ ఎన్.ప్రతిభ చాలా ఉత్సాహంగా అన్ని సాహస కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రవంతి తెలిపారు.

## సీఎం, మంత్రి కోమటి రెడ్డిని విమర్శించే అర్హత గాదరి కిషోర్‌కు లేదు

ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు గోలి అరవింద్



చిట్యాల రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కు లేదని తాను ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఎన్ఎస్‌యూఐ చిట్యాల మండల నాయకులు గోలి అరవింద్ హెచ్చరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేని గాదరి కిషోర్ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కిషోర్ మాట్లాడే అసభ్యకరమైన భాషను మార్చుకోవాలని, మరోసారి ఇలాంటి భాషను మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలుగా చూస్తూ ఊరుకోబోమని తగిన విధంగా బుద్ధిచెబుతామన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేయకుండా ఇసుక మాఫియా, దొంగ నోట్ల వ్యవహారం వంటి అవినీతిని చేసిన నీవు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. వెంటనే మంత్రి కోమటి రెడ్డికి క్షమాపణలు చెప్పాలని గురువారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు.

## నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

చింతపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రం మార్కెట యార్డులో ప్రసీద్ హాస్పిటల్ వనస్థలిపురం ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్ జూకూరి చైతన్యరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యరంగంలో అనుభవం కలిగిన డాక్టర్లచే వైద్య శిబిరంలో అన్ని రకాల ఉచిత హెల్త్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని వారు తెలిపారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఉచిత హెల్త్ క్యాంపును నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.

## మహిళా మృతదేహం ఆచూకీ లభ్యం

త్రిపురారం,24అక్టోబర్,ప్రభాతవార్త:

మండలంలోని కంపసాగర్ శివారులో గల నాగార్జున సాగర్ ఎడమకాల్వలో ఇటీవల గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యమైంది.కంపసాగర్ బిల్ కలెక్టర్ శ్రీనివాస్ అందించిన సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.మృతదేహంపై పోలీసులు గుర్తించిన ఆనవాళ్ల చీర,కడియాలు,బ్లౌజులర్ లంగా ఆనవాళ్ల ప్రకారం మృతురాలు హాలియా పట్టణానికి చెందిన పాతిమాగా గుర్తించి కుటుంబ సభ్యులద్వారా తెలుసుకున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.ఆసుపత్రి శవాగారంలో భద్రపరిచిన మృతదేహాన్ని పరిశీలించిన కుటుంబ సభ్యులు మృతురాలి కుమారుడు నజీర్ తమ తల్లిదేనని తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.హాలియా పట్టణంలోని కాలువ పక్కన గల ఇంట్లో నివాసముండే ఆమె ఆకస్మికంగా కాలువలో పడినట్లు ఆమె కోసం బంధువుల ఇండ్లలో వెతికినట్లు వారు తెలిపారని ,పోలీసులు పత్రికా ప్రకటన ద్వారా ప్రకటించిన ఆనవాళ్ల ప్రకారం మృతదేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులకు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అందించినట్లు ఎస్ఐ తెలిపారు.

## బంగారం మెరుగు పేరుతో మోసం

త్రిపురారం,24అక్టోబర్,ప్రభాతవార్త:

బంగారం వస్తువులకు మెరుగు పెడతామని నమ్మించి బంగారంతో గుర్తు తెలియని వ్యక్తులు ఉడాయించిన సంఘటన మండలంలోగురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోగల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొంగరి సునీత ఇంటివద్దకు ఇరువురు గుర్తు తెలయని వ్యక్తులు వచ్చి తమ వద్ద ఉన్న రసాయనాలతో బంగారం ముంచి మెరుగు పెడతామని నమ్మబలకడంతో ఆమె తన పుస్తెలతాడు వారికి ఇచ్చినట్లు ,రసాయనాలలో ముంచిన పుస్తెలతాడును పరిశీలించిన బాధితురాలు ఆరు గ్రాముల తూకం తగ్గిందని ,దీంతో వారి మోసపూరితమైన మాటలునమ్మి తాను మోసపోయాననని గ్రహించి తేరుకునే లోపు వారు తన బంగారం దొంగిలించారని బాధితురాలు తెలిపారు.బాధితురాలు సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## మున్సిపాల్ మహిళా కార్మికులకు చీరల పంపిణీ

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 24:



హాలియా మున్సిపాలిటీ పారిశుధ్య మహిళా కార్మికులకు దీపావళి సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకునూరి నారాయణగౌడ్ తన సొంత ఖర్చులతో చీరలను పంపిణీ చేవారు. ఈసందర్భంగా మహిళా కార్మికులు నారాయణగౌడ్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ సలహాదారులు పిల్లి అంజనేయులు, అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 24:




పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ డిమాండ్ చేశారు. గురువారం హాలియాలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే పేద, మధ్య తరగతి విద్యార్థుల పైచదువులు ఎలా సాధ్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని, రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పేద విద్యార్థుల చదువులు, ముందుకు పోవాలంటే వెంటనే మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలని, బకాయిలో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో చెలగాటం ఆడితే ఈప్రభుత్వానికి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, చందు, సాయి, వర్షిత్, నాగరాజు, అనిల్, మనోజ్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఉట్కూరి వేమన్ రెడ్డి

కొండమల్లేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట ధరతో పాటు రూ.500 బోనస్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని వారు తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా అన్ని ఏర్పాట్లు అధికారులు చేశారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్లరేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలోనే రూ.18వేల కోట్లు రుణాలు మాఫీ చేసిందని త్వరలోనే మిగిలిన వారికి రుణమాఫీ చేస్తుందని వారు అన్నారు. అర్హులైన రైతులందరికి రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ కాని రైతులు అధైర్యపడవద్దని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని వారు అన్నారు.

## గవర్నర్‌కు స్వాగతం పలికిన ప్రముఖులు

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రభాతవార్త , సూర్యాపేట :

గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉదయం 10.30 గంటలకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అర్చన, తుంగతుర్తి మున్సిపల్ చైర్మన్ అనసూయ, జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వాగతం పలికారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులు, విద్యార్థులు పలు అంశాలపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆ తర్వాత పిపిటి ద్వారా జిల్లా సంక్షిప్త పరిచయం చేసుకున్నారు. గవర్నర్ జిష్ణుదేవ వర్మ జిల్లా సంక్షిప్త పరిచయం చేసుకున్నారు. గవర్నర్ జిష్ణుదేవ వర్మ జిల్లా అధికారులతో పరిచయం చేసుకున్నారు. రచయితలు, జిల్లా స్థాయి అధికారులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర అవార్డు గ్రహీతలు ప్రముఖ వ్యక్తులతో గవర్నర్ ముఖాముఖి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. 2047 నాటికి వికసిత్భారత్ కావాలని ఆకాంక్షించారు. ప్రసంగం అనంతరం గవర్నర్‌ను మంత్రులు ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ జిల్లా అధికారులు తదితరులు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గవర్నర్ పర్యటన కొనసాగింది. జిల్లా నుండి వివిధ రంగాలలో ప్రముఖ్యత పొందిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డాక్టర్ నంద గోపాల్, డాక్టర్ ఆనంద్ హెగ్డే, కవి పెద్దిరెడ్డి, గణేష్, క్రీడా కారులు రవీందర్ రెడ్డి, అనిల్ కుమార్, సుదర్శన్ రెడ్డి, దివ్య భవాని పేరుణీ నృత్యకారుడు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు మధుసూదన్, పంచాయతీ కార్యదర్శిఉమారాణి, పారిశ్రామిక వేత్తలు మీలా మహదేవ్,రమణ మూర్తి, రమేష్ బాబు, ప్రకృతి వ్యవసాయ వేత్తలు శేషు కుమార్, గోపయ్య కళాకారులు భద్రాయా చారి, ముస్తఫ లాంటి ప్రముఖులతో గవర్నర్ ముఖాముఖీ సమావేశం నిర్వహించారు.





## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో మెగా రక్తదాన కార్యక్రమాలు

### రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 300 యూనిట్లు రక్తదానం చేశారని ఎస్పీ తెలిపారు. ఈ యువత ఎక్కువగా రక్తదానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని ఆదుకోని ప్రాణ దాతలు కావాలని అన్నారు. పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయుటకు కూడా ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపున వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్బి ఎస్ఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, 2 టౌన్ సిఐ డానియల్, శాలిగౌరారం సిఐ కొండల్‌రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, ఎస్ఐలు, సిబ్బంది, యువత పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో ఈద్గా కాంపౌండ్ వాల్ కోసం రూ.52 లక్షలు మంజూరు

### - ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మైనార్టీ నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ముస్లింల స్మశాన వాటిక ఈద్గా అభివృద్ధి, కాంపౌండ్‌వాల్ నిర్మాణం కోసం జివో.నెం/296/ఎంఏహెచ్ఎన్ఆర్ 2023-2024తో తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి రూ. 52 లక్షలు పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారు. ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా, మాజీ వార్డు సభ్యుడు హాజి అబ్దుల్ మజీద్‌లు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధిలో భాగంగా షాదీఖానా, మసీదుల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు. త్వరలో ఈద్గా అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా శంకుస్థా పన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.



## గవర్నర్ చేతులమీదుగా పిడి సమతకు ఘన సన్మానం

నూతనకల్,24అక్టోబర్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోడి సమతను సూర్యాపేట పర్యటలో ఉన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా గురువారం కలెక్టరేట్‌లో గురువారం సత్కరించబడ్డారు. వీరు ఉన్నత పాఠశాల,యూనివర్సిటి చదువే రోజుల్లో కబడ్డీ క్రీడలో జాతీయ,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు.కర్ణాటకలో జరిగిన జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో కాంస్య పతకం గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపగాని సోమయ్య,ఉపాధ్యాయ బృందం ,గ్రామస్తులు అభినందించారు.వారి వెంట వారి గురువు ,రిటైర్డ్ పిడి హనుమంతరావు ఉన్నారు.



## ప్రతి రైతుకు పరిహారం చెల్లిస్తాం..

### నేలకొరిగిన పంట పొలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అకాల వర్షాల వలన నష్టపోతున్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. గురువారం వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు.నేలకొరిగిన పంట పొలాలను వీడియో కాల్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడద్దని నష్టం జరిగిన ప్రతీ రైతుకు వేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్లడానికి మేము సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని సంబంధిత అదికారులకు సూచించారు. అయన వెంట మిర్యాలగూడ ఎడిఏ దేవిసింగ్, మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, సందీప్‌నాయుడులున్నారు.



## వానకాలం ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

గురువారం ఆయన తన చాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారులు, మార్కెటింగ్, డిఆర్డిఏ, సహకార, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం సేకరణ సమస్యలపై సమీక్షించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలో గన్ని బ్యాగులను తగినంతగా ఉంచాలని అలాగే ఇతర సౌకర్యాలలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంతేకాక శుక్రవారం మధ్యాహ్నం లోగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల గ్రేడింగ్ పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఆర్డిఏ పిడి శేఖర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా సహకార శాఖ అధికారి తదితరులు హాజరయ్యారు.

# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

### -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

### -విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపులాట

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థి సంఘ నాయకుల మధ్య తోపులాట జరిగినట్లు సమాచారం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. కోటి ఆశలతో కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో ఉందని, ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూసి ఇప్పటివరకు 8300 కోట్లు పెండింగ్‌లో ఉండగా, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకొని అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల చేస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చింది కానీ అధికారంలో వచ్చి 9 నెలలు గాడుస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టేస్తున్నారని, విద్యాసంస్థలు బందు చేసుకొని రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, స్కాలర్షిప్ విడుదల కాక జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాల, కళాశాలలు మూతపడే పరిస్థితులు ఉన్నాయని, దీంతో లెక్చరర్లు జీతాలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేసే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో జిల్లాల్లో మంత్రులను, ఎమ్మెల్యేను తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, జగన్, ఉదయ్, భవాని శంకర్, నరేందర్, మహేష్, సతీష్, వెంకటేష్, చింటూ, శివ, అనుష్, కీర్తన, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిపై మాట్లాడే నైతిక హక్కు గాదరి కిషోర్‌కి లేదు

### -గాదరి కిషోర్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన బర్రె జహంగీర్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తన మంత్రి పదవిని త్యాగం చేసినా గొప్ప వ్యక్తి, తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని, నిరంతరం కష్టపడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఇసుక మాఫియా మాజ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హెచ్చరించారు. గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే నల్లగొండ ప్రజలు ప్రజా క్షేత్రంలో చెప్పులతో కొట్టే అవకాశముందని హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధితోపాటు పేదలు ఆపదలో ఉన్నప్పుడు మహోన్నత మనసుతో ఆర్థికంగా ఆదుకునే గొప్ప వ్యక్తి అని అన్నారు.

## మాదిగల ధర్మ యుద్ధం సదస్సును జయప్రదం చేయండి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరగనున్న మాదిగల ధర్మ యుద్ధం ఉమ్మడి నల్గొండ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బా రామకృష్ణ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పెద్దల శ్రీను, నల్ల రామచంద్రస్వామి, యాఖరి రేణుక నరసింహ, ఇటుకుల దేవేందర్, సందల శ్రీనివాస్, సందెల సుధాకర్, బక్కన దాస్, సోమరపు శంకర్, తంగడపల్లి బిక్షపతి, కరగల్ల కుమార్, సోమారపు చంద్రయ్య, కుమార్, బండారి శివశంకర్, ఎడ్ల లింగస్వామి, మచ్చ నరసింహ, స్వామి, ఏర్పుల రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్‌కు సన్మానం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మున్సిపల్ కేంద్రంలోని మార్కండేయ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో చేనేత జన సమైక్య జిల్లా అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా ఘన విజయం సాధించిన తడక రమేష్‌కు చేనేత జన సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీతా సత్యనారాయణ, ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాపూలు శ్రీనివాస్, అధ్యక్షులు సూరపల్లి రవి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, నరసింహ, భోగవిష్ణు, ఆటిపాముల మహేందర్, ఈపూరి విష్ణు, భారత భూషణ్, వడ్డిపల్లి విష్ణు, శ్రీనివాస్, గుండు శ్రీరాములు, బింగి భాస్కర్, మెరుగు శశికళ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



మాజీ కౌన్సిలర్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం రోటరీ క్లబ్, జననీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ పరిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిశుద్ధ కార్మికుల పిల్లల యొక్క భవిష్యత్తు రీత్యా వారికి ఎలాంటి సహకారాలైన అందిస్తానని, కార్మికులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.పాండురంగారావు, శెట్టి బాలయ్య, వై.జయంతి, బీజేపీ జిల్లా కార్యదర్శి ఉడుత భాస్కర్, అగేశ్వర్, బొజ్జ వెంకటేష్, మల్లారెడ్డి, అశోక్ రెడ్డి, కరిపే నర్సింగ్ రావు అధ్యక్షులు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి, ఇటిక్యాల దేవేంద్రా చారి కోశాధికారి, కార్తీక్, వీరన్న, శివ రెడ్డి, మహేష్, నర్సింగ్ రావు, అమర్నాధ్, నర్సిరెడ్డి, నందు, పవన్, దిలీప్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆసుపత్రులను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

*గూడూరు,అక్టోబర్24,ప్రభాతవార్త:*



గూడూరులోని పిహెచ్చిసిని, మండలంలోని ఐడియాపురం పిహెచ్చిసిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబందించిన అంశాలపై సమీక్షించారు. పిహెచ్చిసిలో నిర్వహించిన సమావేశంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని పిహెచ్‌సిల పరిధిలోని గర్భిణీలు గూడూరు పిహెచ్‌సిలో ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి డాక్టర్ సారంగం, వైద్యాధికారులు వీరన్న, సుదీర్‌రెడ్డి, యమున, శ్రీకాంత్, మురళి, శివ, రాంబాబు, కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఫిసర్ రామకృష్ణ, సూపర్‌వైజర్లు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వీసీని కలిసిన మందకృష్ణ మాదిగ

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 24 ప్రభాతవార్త :*



కేయూ నూతన వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డిని వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో గురువారం సాయంత్రం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా బోకే అందించి శాలువాతో నూతన వైస్‌ఛాన్సలరన ప్రతాప్‌రెడ్డిని సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత చేపపిల్లల పథకాన్ని సద్వినియోగం చేసుకున్న మత్స్యకారసంఘం

*రాయపర్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త :*

రాయపర్తి మండలంలోని రామచంద్ర చెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వారి చెరువులో చేప పిల్లలు వదిలారు. మత్స్యకారుల అధ్యక్షులు కొమురయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకార కుటుంబాలు బాగుచేయాలని ఉద్దేశంతో ఉచిత చేప పిల్లల పథకాన్ని మత్స్యకార సహకార సంఘాలకు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి చెవు యాకయ్య, సంఘం డైరెక్టర్లు ముద్రబోయిన వెంకన్న, పూస ప్రభాకర్, పూజారి సంతోష్, రాజసాగర్, సైన్యం సభ్యులు వెంకన్న, నాగరాజు ఎల్లేశం, శ్రీనివాసు, కుమారు భిక్షం, నర్సయ్య, ఉప్పలయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.